

2వ పేజీలో...

# ఆగస్టు 3లోగా ఇంటింటా ఇన్నోవేటర్

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

ఖమ్మం, జులై 12, ప్రభాతవార్త: ఆగస్టు 3లోగా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనేవారు తమ వివరాలు పంపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్‌లోని


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 13, జులై 2024 16 పేజీలు




2వ పేజీలో...

# గిరిజనుల సంక్షేమం కోసమే.. ఎస్టీ కమిషన్

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్

- పోడు చట్టాలపై చర్యలు తీసుకోవాలి
- గిరిజనులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలుపై అధికారులతో సమీక్ష

ఖమ్మం, జులై 12, ప్రభాతవార్త: గిరిజనుల సంక్షేమం కోసం జాతీయ స్థాయిలో ఎస్టీ కమిషన్ పనిచేస్తుందని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌తో కలిసి గిరిజనుల కోసం అమలవుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి,వైద్య,ఆరోగ్య, పోలీస్,మిషన్ భగీరథ,ఎస్టీ సబ్‌ప్లాన్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్



# 'రైల్వే అండర్‌బ్రిడ్జి' హుళక్కేనా..

మధిర,జూలై12 ప్రభాతవార్త సుధీర్ఘకాలంగా మధిర ప్రాంత ప్రజలకు ఎన్నికల వాగ్ధానాలుగా హామీలుగా మిగిలిపోతున్నమధిర నియోజకవర్గ పరిధిలో దేశంలోని అన్నిప్రాంతాలను అనుసంధానం చేసే దక్షిణమధ్యరైల్వే కారిడార్ ఉన్నా ఈప్రాంత వాసులకు ప్రయాణం చేసే భాగ్యంమృగ్యం...కరోనా మహమ్మారితో రైళ్ళను రద్దుచేసి,పలురైళ్ళకు హాల్టింగ్‌ను నిలుపుదల చేసిన రైల్వేశాఖ తిరిగి పునరుద్దరించకపోవడంతో సుదూరప్రాంతాలకు వెళ్ళాల్సిన ప్రయాణీకుల పరిస్థితి నరకప్రాయంగా మారింది...సుమారు 20ఏళ్ళుగా నేతల హామీలకే పరిమితమైన అండర్‌బ్రిడ్జి నిర్మాణంకై ఏడాదిన్నరక్రితం అనుమతులు


8వ పేజీలో...

# కాంట్రాక్ట్ కొలువుల దందా

- నిరుద్యోగ యువత టార్గెట్‌గా దళారీల గాలం
- -ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగాలంటూ రూ.5లక్షల వసూళ్లు
- -ఏజెన్సీలకు నిరుద్యోగులకు మధ్యవర్తులుగా దళారీల దోపిడి
- -ఉమ్మడి జిల్లాలో వందల సంఖ్యలో మోసపోయిన నిరుద్యోగులు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త : ప్రభుత్వ ఉద్యోగాలు రాక..ప్రయివేటు రంగంలో సరైన అవకాశాలు లేక నిరుద్యోగ యువత కొట్టుమిట్టాడుతున్న విషయం తెలిసిందే..ఎంఎస్సీ, ఎంబీఏ, బీటెక్, పీజీ పట్టాలను పట్టుకుని చిన్నపట్టణాలు సహా మహానగరాలలో నిరుద్యోగులు ఉద్యోగాల వేట కొనసాగిస్తూనే ఉన్నారు. చదువుకున్న చదువులకు సరైన ఉద్యోగాలు లేకపపోవడంతో ఎక్కడ ఏ చిన్న ఉద్యోగం దొరికనా సరే పట్టెడన్నం కోస్రం పట్టుసడలించుకుంటున్నారు నిరుద్యోగులు..చాలీ చాలని వేతనాలతో శ్రమదోపిడికి గురవుతున్నా పిల్లాలపాపలను సాకుకుంటూ దినదిన గండంగా ప్రయివేటు కొలువులు చేసుకుంటూ జీవితాలను ఈడ్చుకొస్తున్నారు..ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాలు కష్టతరమేనన్న విషయం తెలుసుకున్న నిరుద్యోగులు ప్రయివేటు రంగాల్లో పయనం కొనసాగిస్తున్నారు.


16 లో..

# పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలి

- -ఎటువంటి ఫిర్యాదులు రాకుండా ప్రక్రియ పూర్తి చేయాలి
- -వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరి శరత్




16లో...




# పలు డివిజన్‌లలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్


9వ పేజీలో...

# గిరిజనుల సంక్షేమం కోసమే ఎస్టీ కమిషన్

(మొదటి పేజీ తరువాయి..)

మాట్లాడుతూ గిరిజన సంక్షేమం, అభివృద్ధి కోసం అధికారులు కృషి చేయాలన్నారు. గిరిజన హాస్టళ్లను గురుకులాలుగా మార్చి, సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు అడిగిన చోట్ల ప్రవేశ పరీక్షలతో సంబంధం లేకుండా సీట్లు కేటాయించాలన్నారు. ట్రైకార్ పథక లబ్దిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలన్నారు. పోడు పట్టాల విషయమై చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కొన్ని చోట్ల పోడు సాగు చేస్తున్న పట్టాలు లేవని పరిశీలించి, న్యాయం చేయాలన్నారు. అంగన్‌వాడిలకు భవనాలు, వసతులు కల్పించాలన్నారు. గిరిజన వికాసంపై గిరిజనుల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల్లో పరిశుభ్రంగా ఉంచే స్వీపర్లు లేరని, క్లినింగ్, నిర్వహణపై చర్యలు తీసుకోవాలన్నారు. భూసార పరీక్షల వివరాలు సమర్పించాలన్నారు. గిరిజనుల కేసులపై వెంటనే స్పందించాలన్నారు. సింగరేణి, ఏన్కూరు మండలాల్లో మిషన్ భగీరథ పనులు చేపట్టిన వారికి బిల్లులు రాలేదని, వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ క్రింద ఎన్ని నిధులు మంజూరు అయినది. ఖర్చు, మిగులుపై పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. గిరిజన భవన్ నిర్వహణ చేపట్టి, వాడుకలో తేవాలన్నారు. తండాలు, గ్రామ పంచాయితీగా మారిన చోట భవనాలు నిర్మించాలని, ఉపాధిహామీ సిబ్బంది నియామకానికి చర్యలు చేపట్టాలన్నారు. గిరిజనుల సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కమిషన్ సభ్యులు తెలిపారు.

సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా గిరిజన సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర పథకాల అమలు జరుగుతుందన్నారు. ఆర్వోఎఫార్ క్రింద 2022లో కొత్త దరఖాస్తులు స్వీకరించి 6589మందికి 13వేల ఎకరాల భూమికి పట్టాలు ఇచ్చామన్నారు. ఎకో టూరిజంలో గిరిజనులకే ఉపాధి కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు. గిరివికాసం కింద 318 బోర్లు, అవసరమైన చోట్ల విద్యుత్‌లైన్లు, మంజూరు చేశామన్నారు. జిల్లాలో 4800 మంది ఎస్టీలకు అంగన్‌వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. 24647 మంది గిరిజనులకు ప్రతినెలా రూ.6.85కోట్ల చేయూత పెన్షన్లు అందిస్తున్నామన్నారు. 18202 మంది గిరిజనులకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంకు రూ.21.86కోట్లు ఇచ్చామన్నారు. ఉపాధి హామీ క్రింద గత సంవత్సరం రూ.26.57కోట్లు వేజ్ పేమెంట్ కింద గిరిజన కుటుంబాలకు అందజేశామన్నారు. జిల్లాలో 1216 పాఠశాలల్లో 60380 మంది విద్యార్థులు ఉండగా ఇందులో 19181 మంది గిరిజన విద్యార్థులు ఉన్నారని 4346 మంది ఉపాధ్యాయులు ఉండగా 669 గిరిజన ఉపాధ్యాయులు ఉన్నట్లు తెలిపారు. పిల్లలకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, బోధన ఉచితంగా అందిస్తున్నామన్నారు. అన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ద్వారా బోధన జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 595800 మంది గిరిజన రైతులు ఉన్నట్లు వారందరికి పథకాల లబ్ది అందిస్తున్నట్లు ఆయన అన్నారు. పోలీస్‌శాఖ ద్వారా 11ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదుక కాగా, 6 కేసుల్లో విచారణ పూర్తి చేసినట్లు, మిగిలినవి విచారణలో ఉన్నట్లు తెలిపారు. 2020 నుండి ఇప్పటి వరకు 121 కేసుల్లో పరిహారం అందించినట్లు కలెక్టర్ అన్నారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి వేగంగా పథకాలు అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విజ్ఞాపణలు తీసుకొని సంబంధిత అధికారులకు పరిష్కార చర్యలు చేపట్టాలని కమిషన్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్ద్ విక్రమ్‌సింగ్, అదనపు కలెక్టర్ డి.మదుసూదన్‌నాయక్, అదనపు డిసిపి నరేశ్‌కుమార్, డిఆర్వో ఎం.రాజేశ్వరి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి విజయలక్ష్మి, జిల్లా అధికారులు, గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 3లోగా ఇంటింటా ఇన్నోవేటర్

(మొదటి పేజీ తరువాయి..)

తన చాంబర్‌లో ఇంటింటా ఇన్నోవేటర్ 2024 సంవత్సరానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ప్రస్తుతం 2024 ఎడిషన్ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రాం కోసం దరఖాస్తులను స్వీకరిస్తుందని అన్ని వర్గాల్లో ఉన్న ఆవిష్కర్తలు, జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందని అన్నారు. గ్రామీణ ఆవిష్కర్తల సాధికారతపై దృష్టి సారించి 33 జిల్లాలు అన్నింటిని కవర్ చేయాలని, మూడు వేలకు పైగా ఎక్కువగా గ్రామ పంచాయతీలతో నిమగ్నం కావాలని, కోటికి పైగా గ్రామీణ ప్రజలతో అనుసంధానించాలని ఇంటింటా ఇన్నోవేటర్ 2024 లక్ష్యంగా పెట్టుకుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సంవత్సరం కొత్తగా జిల్లాకు ఒకరు చొప్పున 33 మంది యువ నిపుణులతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమాన్ని నియమిస్తుందని ఇన్నోవేషన్ మిత్రులుగా జులై నుంచి సెప్టెంబర్ వరకు సమన్వయకర్తలుగా పనిచేసి జిల్లా అధికారులు, పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు, గ్రామీణ ప్రజలతో విభిన్న వాటాదారులతో నిమగ్నం అవడంలో కీలకపాత్ర పోషిస్తారని అన్నారు. ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని, గ్రామీణ విద్యార్థుల, వ్యవసాయరంగ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలలో ఆవిష్కరణలు మొదలగునవి అంగీకరించబడతాయని కలెక్టర్ తెలిపారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించిన ఆవిష్కరణ యొక్క నాలుగు చిత్రాలు (హైరిజల్యూషన్) ఆవిష్కరణ విధులను ప్రదర్శించే రెండు వీడియోలు, 100 పదాలలో ఆవిష్కరణ వివరణ, ఆవిష్కర్త పేరు, ఫోన్‌నెంబర్, వయస్సు, ప్రస్తుత వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరు తదితర వివరాలను వెంటనే 9100678543కి వాట్సాప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇన్నోవేటర్స్ నుండి దరఖాస్తులను స్వీకరించడానికి చివరితేది 3ఆగస్ట్ అని, అందుకున్న దరఖాస్తుల నుండి మొదటి షార్ట్‌లిస్ట్ తరువాత ప్రతి జిల్లా నుంచి ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఇంటింటా ఇన్నోవేటర్ జిల్లా కోఆర్డినేటర్ జి.రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త న్యాయ చట్టాల అమలుతో న్యాయ సంక్షోభం

## మాస్‌లైన్ సెమినార్ ప్రొఫెసర్ మురళీ కర్ణం

**ఖమ్మం రూరల్,జులై 12, ప్రభాతవార్త:**
జూన్ 1 నుంచి అమలవుతున్న నూతన నేర చట్టాలు వల్ల దేశంలో న్యాయ సంక్షోభం పెరిగిపోతుందని పౌర ప్రజాస్వామ్యక హక్కులు అణిచివేయబడతాయని నల్సార్ యూనివర్సిటి ప్రొఫెసర్ మురళీ కర్ణం అన్నారు. సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఖమ్మం డివిజన్ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఖమ్మం నగరంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సెమినార్లు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ ఉభయ సభల్లో ప్రతిపక్షపార్టీ సభ్యులను సస్పెండ్ చేసి నేర చట్టాలు ఆమోదింపచేశారని వీటిపై సమగ్రమైన చర్చ వివరణలు విశ్లేషణ లేకుండా అమలు చేస్తే అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. నేరాలకు సామాజిక ఆర్థిక పరిస్థితులు కారణమవుతున్నాయని విషయాన్ని దృష్టిలో ఉంచుకొని న్యాయమూర్తులకు విచక్షణ అధికారాన్ని గత చట్టాలు కట్టబెడితే ప్రస్తుతం ఆ అవకాశం లేకుండా చేశారని అన్నారు. పాలనలో కఠినమైన నిర్ణయాలు తీసుకునే ఉద్దేశం కేంద్రం ఉండబట్టే ఇలాంటి చట్టాలను ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. జీవించే హక్కును, పౌర




స్వేచ్ఛను కల్పించిన రాజ్యాంగ స్ఫూర్తిని ఈ భారత రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా కొన్ని సెక్షన్లు కఠినతరం చేశారని ఆయన అన్నారు. పాలకులకు నిరంకుశ అధికారాన్ని కట్టబెట్టే చట్టాలు అమల్లోకి వస్తే పౌర ప్రజాస్వామిక స్వేచ్ఛ హక్కులు కూడా ఖననం చేయబడతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజద్రోహం చట్టాన్ని సుప్రీంకోరుటన రద్దు చేస్తే దొడ్డిదారిన దేశ ద్రోహం చట్టం పేరుమీద ప్రవేశపెట్టారని ఈ చట్టం దేశ పౌర ప్రజాస్వామిక సంస్థలపై ఎలా అమలు చేయనున్నారు. మనకి ఇట్టే అర్థమవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్రంగా చర్చించకుండా ప్రతిపక్షాలతో చర్చలు చేయకుండా న్యాయవాద సంఘాలు సంస్థలతో మాట్లాడకుండా ఈ నిరంకుశ చట్టాలు తీసుకు రావడంతో న్యాయ సంక్షోభం పెరిగిద్దని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్ఐఆర్ నమోదుకు 14రోజుల సమయం తీసుకోవడం, 14 సంవత్సరాలు శిక్ష ఉన్న యావజీవన కారాగార శిక్ష జీవిత ఖైదీగా మార్చివేయడం, నిందితులు బైయిల్ పొందటానికి అనేక ఆటంకాలు సెక్షన్లు తీసుకొచ్చారని ఆయన అన్నా రు. విస్తృత చర్చలు జరపాలని ఆయన పేర్కొ న్నారు. అనంతరం ఈ సభలో సీనియర్ న్యాయ వాది, కొల్లి సత్యనారాయణ, వి.కృష్ణ మూర్తి, కె.రవి, సిఎల్‌సి సంఘం నాయకులు ఓరుగంటి శేషగిరి, మాస్‌లైట్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటే శ్వర్లు, ఆవుల ఆశోక్, సిఎల్పీ జిల్లా కార్య దర్శి పావెల్, జిల్లా ఉపాధ్యక్షుడు శిరిషాలు ప్రసంగించగా డివిజన్ కార్యదర్శి ఝాన్సీ అధ్య క్షత వహించారు. ఈ కార్యక్రమంలో నాయ కు లు కొల్లేటి నాగేశ్వరరావు, మంగతాయి, శిరో మ ణి, శోభ, కె.శ్రీను, సురేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

# డ్రోన్ పరీక్షా కేంద్రంకు స్థలం కేటాయింపు

## రేమిడిచెర్ల గ్రామంలో 53ఎకరాల స్థలం కేటాయింపు

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

**ఖమ్మం, జులై 12, ప్రభాతవార్త:**



డ్రోన్ పరీక్షా కేంద్రం స్థలం అప్పగింతకు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం ఏవియేషన్ అధికారులతో కలిసి డ్రోన్ పరీక్షా కేంద్రానికి ఎర్రుపాలెం మండలం రేమిడిచెర్ల గ్రామంలో ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. సుమారు 53 ఎకరాల భూమిని డ్రోన్ పరీక్షా కేంద్ర ఏర్పాటుకు అనుకూలతను పరిశీలించినట్లు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం ఆర్డీవో జి.గణేష్, ఏవియేషన్ అధికారులు తదితరులు ఉన్నారు.

# ఆశ్రమ పాఠశాలను పరిశీలించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు

**ఖమ్మం రూరల్, జులై 12, ప్రభాతవార్త:**
ఆశ్రమ పాఠశాలల్లో సదుపాయాలు కల్పించాని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు తనిఖీ చేశారు. డార్మెటరీ, డైనింగ్,కిచెన్



టాయిలెట్లు పరిశీలించారు. 432 మంది విద్యార్థినులకు వసతికి భవనం సరిపోవడం లేదని, అదనపు గదుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. కిచెన్‌లో స్టీమ్ తదితర వస్తువులు పనిచేయక ఉండడం చూసి వెంటనే మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తేవాలన్నారు. త్రాగునీటి ఆర్వో ప్లాంట్ విషయమై మరమ్మత్తులకు చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణం పూర్తయి వాడకంలో లేని టాయిలెట్ బ్లాక్ విషయమై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పరిశుభ్రతను పాటించాలని, పాఠశాల లోపల, ఆవరణలో నీరు నిల్వకుండా చూడాలని, వర్షాకాలం దోమల నియంత్రణకు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. విద్యార్థినులతో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మెను ప్రకారం బోజనం,బోదన గురించి అడిగారు. పిఇటి తెలుగు ఉపాధ్యాయులు లేరని బాలికలు తెలుపగా వెంటనే చర్యలు తీసుకోవాలని కమీషన్ సభ్యులు అన్నారు. చదువు ప్రాముఖ్యత వివరిస్తూ చదువుపై దృష్టి పెట్టాలని, చక్కగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఉద్భోదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యఅధికారిణి డా.బి.మాలతి, ట్రైకార్ నోడల్ అధికారి శంకర్‌రావు, సహాయ గిరిజన సంక్షేమ అధికారి జహీరుద్దీన్, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాద్యాయులు ప్రసాద్, గిరిజన సంక్షేమ శాఖ డిఈ రాజు, వార్డెన్ రమాకుమారి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వారాంతపు సంత టెండర్ రద్దు చేయాలి



*కొత్తగూడెం, జూలై 12 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడే విధంగా నిర్వహించిన వారాంతపు సంత టెండర్ ప్రక్రియ వెంటనే రద్దు చేసి తిరిగి కొత్తగా టెండర్ నిర్వహించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగూడెం మున్సిపాలిటీ ప్రధాన ఆదాయ వనరులుగా ఉన్న వారాంతపు సంత, దినసరి మార్కెట్ టెండర్ వేలం ప్రక్రియ ద్వారా పెద్ద ఎత్తున దోపిడీకి శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి, నియోజకవర్గంలో ఏ నాయకుడు గెలిస్తే ఆ నాయకుడి పంచకు చేరి ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారని విమర్శించారు. కొత్తగూడెం పట్టణ నడిబొడ్డున ఉన్న రైతు మార్కెట్ స్థలాన్ని తప్పుడు దృవ పత్రాలను సృష్టించి కాజేయాలని చూసిన వ్యక్తి, ఇప్పుడు కూడా క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో టెండర్ నిర్వహించగా రూ.50 వేలు పైగా టెండర్ పలుకగా ఈ ఏడాది రూ. 34,46,079 ధరణు నిరేనదవించగా కేవలం రూ.8,61 లక్షలు మాత్రమే టెండర్ దాఖలు చేసి మున్సిపల్ ఆదాయానికి గండి పడేలా చేస్తున్నారని వివరించారు. ఈ విషయమై ఈ నెల 9వ తేదీన కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇటీవల నిర్వహించిన వారాంతపు సంత టెండర్ ప్రక్రియను రద్దు చేసి మరలా టెండర్ నిర్వహించాలని, సిండికేట్‌గా మారిన ప్రజా ప్రతినిధుల భర్తలు, వారి కుటుంబ సభ్యుల వ్యవహారంపై విచారన జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున్‌రావు, వంగా రవిశంకర్, కొండపాక మోహన్‌రావు, సమీర్, పూర్ణ పాల్గొన్నారు.

# డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి



*రుద్రంపూర్, జూలై 12 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని వివిధ మైన్స్, డిపార్ట్‌మెంట్‌లలో పనిచేస్తున్న ఉద్యోగుల పర్సనల్ ఫైల్ డిజిటలైజేషన్, వారి కుటుంబ సభ్యులు పాస్ పోర్టు సైజ్ ఫోటోల స్కానింగ్‌లను త్వరితగతిన పూర్తి చేయాలని డీజీఎం పర్సనల్ శివకేశవరావు అన్నారు. శుక్రవారం జీఎం కార్యాలయం సమావేశ మందిరంలో ఏరియాలోని అన్ని మైన్‌లు, డిపార్ట్‌మెంట్‌లలో పనిచేస్తున్న సీనియర్ పీవోలు, వెల్ఫేర్‌ఆఫీసర్, సంబంధిత ఉద్యోగులతో ఆయన సమీక్షించారు. ఉద్యోగుల పదవీ విరమణ పొందని ఉద్యోగులకు సీఎంపీఎఫ్ ఆన్‌లైన్ ద్వారా సెటిల్‌మెంట్ చేస్తున్న క్లెయిమ్స్‌లు ఎటువంటి జాప్యం జరగకుండా త్వరితగతిన సెటిల్‌మెంట్ చేయాలని, ఇందుకోసం కావాల్సిన సలహాలు, సూచనలు చేశారు. సీఎంపీఎఫ్ క్లెమ్‌ను ప్రతీ నెలా 10వ తేదీలోపు పంపించినట్లైతే వారి యొక్క సీఎంపీఎఫ్ క్లెమ్‌ను ఎటువంటి జాప్యం లేకుండా సెటిల్‌మెంట్ చేయవచ్చని అన్నారు. ఈ సమావేశంలో డీవైపీఎం శ్రావణ్‌కుమార్, సీనియర్ పీవోలు మురళి, దేవదాస్, విజయ, సందీప్, అజయ్, సంఘమిత్ర తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితుల అరెస్టు

## - 4.9 కేజీల గంజాయి పట్టుకున్న పోలీసులు



*కొత్తగూడెం క్రైం, జూలై 12 - ప్రభాతవార్త:*

అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను టూటౌన్ పోలీసులు పట్టుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలను సీఐ రమేష్ వెల్లడించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో డొంకరాయి పరిసర ప్రాంతాల్లోని నుంచి టూటౌన్ పరిధిలోని రుద్రంపూర్‌కు నిషేదిత గంజాయిని బైక్‌పై తరలిస్తుండగా పోలీసులు వాహనాలు తనిఖీల్లో పట్టుబడ్డారు. అనుమానితులుగా ఉన్న వారిని పట్టుకొని తనిఖీ చేయగా గంజాయి ఉన్నట్లు తెలిసింది. 4.9 కేజీల గంజాయితో పాటు ఒక పల్సర్ బైక్, మొబైల్ ఫోన్ సీజ్ చేశారు. రుద్రంపూర్ తండాకు చెందిన బోడ శివ, జూలూరుపాడుకు చెందిన వనమాల వేణు, మరొక మైనర్‌లను రామవరం ఎస్‌సీబీ నగర్ గోధుమవాగు బ్రిడ్జి వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ రూ.1,21,325 ఉంటుందని సీఐ తెలిపారు.

# న్యాయవాదులకు హెల్త్ కార్డులు అందజేసిన జిల్లా జడ్జి పాటిల్

*కొత్తగూడెం లీగల్, జూలై 12 - ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులకు జారీ చేసిన హెల్త్ కార్డులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ చేతుల మీదుగా అందించారు. శుక్రవారం కొత్తగూడెం బార్ అసోసియేషన్ హాల్‌లో మొత్తం 500 మంది న్యాయవాదులకు వీటిని అందించారు. కొత్తగూడెం బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్లు, దమ్మపేట బార్ అసోసియేసన్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్లు, మణుగూరు బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్లు, ఇల్లెందు బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్లు వారివారి హెల్త్ కార్డులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా అందజేశారు.

# ప్రాజెక్ట్స్ అండ్ ఫ్యూచర్ ప్రొడక్షన్‌పై జరిగిన సమీక్షలో పాల్గొన్న ఐఎన్‌టీయూసీ నాయకులు



*రుద్రంపూర్, జూలై 12 - ప్రభాతవార్త:*

స్థానిక ఇల్లెందు గెస్ట్ హౌస్‌లో ప్రాజెక్ట్స్ అండ్ ఫ్యూచర్ ప్రొడక్షన్ ప్రొజెక్షన్ ఫర్ యూనియన్ డెలిగేట్స్ అనే కార్యక్రమం హెచ్‌ఆర్‌డీ, పర్సనల్ డిపార్ట్‌మెంట్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఐఎన్‌టీయూసీ యూనియన్ అధినాయకత్వం ఆదేశాలతో పాల్గొనడం జరిగింది. సింగరేణి స్థితిగతులు, కొత్త ప్రాజెక్ట్స్, ప్రొడెక్షన్, ఫైనాన్స్, కార్మికుల సంక్షేమం అభివృద్ధి అంశాలపై రాబోయ కాలంలో సింగరేణి పరిస్థితి ఎలా ఉంటుంది, అందరి సహకారంతో సింగరేణి ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశాలపై అవగాహన కల్పించారు. అధికారులు సత్యనారాయణ, రాజగోపాల్, శంకర్‌రెడ్డి, వెంకయ్య, ఐఎన్‌టీయూసీ నాయకులు కొత్తగూడెం , మణుగూరు, ఇల్లెందు, కార్పోరేట్ నాయకులు ఎండీ రజాక్, ఎపీతాంబరం, కృష్ణంరాజు, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# వైరాలో పాత ఇనుము దొంగలు

*వైరా,జులై12,ప్రభాతవార్త:*

వైరా పట్టణంలో ఇనుము దొంగలు రెచ్చిపోతున్నారు. ఇంటిఆవరణలో ఉన్న ఇనుముతో పాటు గోదాములో దాచిన అల్యూమినియం ఇనప వస్తువులను తాళాలు పగులగొట్టి మరీ చోరి చేస్తున్నారు. వైరాలో కొంతమంది ఇనుమును చోరీ చేసి అతి సులువుగా నగదు సంపాదించడమే పనిగా పెట్టుకున్నారు. వైరాలోని మధిర రోడ్డులో ఉన్న ఇందిరమ్మ కాలనీకి చెందిన కొంత మంది ఈ చోరీలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. వైరాలోని మార్కెట్ ఎదురుగా ఒక రేకుల షెడ్డు గోదాముల్లో సఖి ఎంటర్‌ప్రైజస్ ప్రాజెక్టు కాంట్రాక్టర్ నిల్వ ఉంచిన విదునయత్ పరికరాలు చోరీ చేశారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే విదునయత్ కాంట్రాక్ట్‌ను సఖి ఎంటర్‌ప్రైజస్ ప్రాజెక్టు దక్కించుకొని పనులు చేస్తుంది. ఈ పనుల కోసం అవసరమైన విద్యుత్ పరికరాలను మార్కెట్ యార్డ్ ఎదురుగా రేకుల షెడ్డు గోదాములో భద్రపరి చారు. ఈ గోదాం ఆవరణలో ఆరు సిసికెమె రాలు ఏర్పాటు చేయడంతో పాటు రేకుల తో గోడ కూడా నిర్మించారు. గోదాముకు వెనుక వైపు ఉన్న దారి నుంచి టిఎస్04యుబి0756 ట్రాలీ ఆటోలు దుండగుడు వచ్చాడు. ఆవరణకు గోడగా ఉన్న రేకులు తొలగించి లోపలికి ప్రవేశించాడు. గోదాం తలుపులకు ఉన్న తాళం పగులగొట్టి సుమారు 250 కిలోల ఏ అల్యూమినియం కండక్లర్ వైర్‌ను అపహరించి ఆటోలో పరారయ్యాడు. సమయంలో స్థానికులు కొంతమంది అతనిపై అనుమానం వచ్చి ప్రశ్నించగా అల్యూమినియం వైరు కొనుగోలు చేసి తీసుకెళ్లినట్లు బుకాయించాడు. ఇదే గోదాంలో ఇటీవల 106 ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ బీడు పైపులను గుర్తుతెలియని దుండగులు అపహరించారు. ఈ పైపులు విలువ సుమారు రూ.2.20లక్షలు ఉంటుందని అంచనా. ఈ చోరీలపై సఖి ఎంటర్‌ప్రైజస్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ గోపినాథ్‌రెడినడ సైట్ ఇంజనీర్ వీరబాబు వైరా పోలీసులకు ఫిరానయదు చేశారు.

# నేరాలు-దారుణాలు

## కరెంట్ షాక్‌తో ఆవు మృతి



*కామేపల్లి, జూలై 12, ప్రభాతవార్త :*

కరెంట్ షాక్‌తో ఆవు మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు.... బాధిత కుటుంబీకులు, గ్రామస్తుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.... నాయక్‌తండాకు చెందిన భూక్యా నంద ఆవు లూనావత్ ఈర్య పొలంలో కరెంట్ వైర్ కింద పడి ఉండడంతో ఆ వైర్ తాకి మృతి చెందింది. దీంతో రూ. 50వేలు నష్టం వాటిల్లింది. నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత రైతు కుటుంబీకులు కోరుతున్నారు.

## తీవ్రమవుతున్న వీధి కుక్కల సమస్య



*దమ్మపేట,ఏజెన్సీ,జులై,12,ప్రభాతవార్త*

;మండల కేంద్రమైన దమ్మపేటలో రోజు రోజుకు వీధి కుక్కల సమస్యతీవ్రతరమవుతోంది.ఏదో ఒక వీధిలో ఒకరు కుక్కలబారిన పడుతున్నారు.ఇక ప్రధాన రహదారిపై ఐతే చెప్పక్కర్లేదు.వాహనదారులకు వీధి కుక్కలు అడ్డుగా వచ్చి ప్రమాదాలు జరిగి గాయలతో బయటపడిన వారు కొందరైతే తీవ్రగాయలపాలై నరకయాతన అనుభవించే వారు కొందరు.వీధి కుక్క కాటుకు గురవుతున్న సంఘటలు చాలానే జరిగాయి.చిన్నపిల్లపై వీధి కుక్కలు దాడి చేసిన సంఘటనలు జరుగుతున్నాయి.వీధి కుక్కలను నియంత్రిచాలని గ్రామస్తులు పంచాయతీ కార్యలయంలో పిర్యాదు చేసిన చట్టాలు సహకరించకపోవటంతో తాము ఏమి చేయలేమని ఆధికారులు తెల్చిచెప్పారు.వీధి కుక్కల నివారణకు పంచాయతీ సిబ్బంది పట్టుకుని మత్తు మందు ఇచ్చి పశువర్ధకశాఖ వారితో కు.ని చికిత్సలు చేయించాలి.ఇవేవి జరగకపోవటంతో కుక్కలు విపరితంగా పెరిగిపోతున్నాయి.వీధి కుక్కలనివారణకు సరైన చర్యలు చేపట్టి వీధి కుక్కల నుండి రక్షణ కల్పించాలని,వీధికుక్కల నివారణకు కృషిచేయలని గ్రామ ప్రజలు అధికరులను కోరుతున్నారు.

## సీలింగ్ ఫ్యాన్ తగిలి వ్యక్తి మృతి

*కారేపల్లి, జూలై 12, ప్రభాతవార్త :*



ప్రమాదవశాత్తు ఇంటిలో అమర్చిన సీలింగ్ ఫ్యాన్ రెక్క తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం సింగరేని మండలంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు..... కారేపల్లి ఎస్సై నార్లపురం రాజారామ్ తెలిపిన ప్రకారం సింగరేణి మండల పరిధిలోని సూర్యతండా గ్రామానికి చెందిన జరుపల శంకర్ (55) మద్యం తాగుతూ ఉండేవాడు. భార్య అనారోగ్యానికి గురి కావడంతో భాగ్యనగర్‌తండాలోనేఇ కూతరు వద్ద ఉంటుంది. సూర్యతండలో నివాసం ఉంటున్న శంకర్ శుక్రవారం మధ్యాహ్నం వరకు భోజనానికి రాకపోయేసరికి అనుమానం రావడంతో ఇదే గ్రామంలో నివాసం ఉంటున్న 3వ కూతురు పూజ ఇంటికి వచ్చి చూడగా ఫ్యాన్ రెక్క తగలడంతో మెడ కోసుకొని రక్తపు మడుగులో శంకర్ పడి ఉన్నారు. గ్రాస్తులు స్దానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై రా జారాంలు సంఘటన స్దలాన్ని పరిశీలించి భార్య ఈరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేఉకుని దర్యాప్తు చేస్తున్నారు.




## రామయ్య సేవలో కేంద్ర ప్రభారి అధికారిణి డా.యోగితారాణా

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ జాయింట్ సెక్రటరి మరియు కేంద్ర ప్రభారి అధికారి డా.యోగితారాణా కుటుంబసభ్యులతో కలిసి భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. శుక్రవారం స్వామి వారి దర్శనానికి వచ్చిన యోగితారాణా కుటుంబసభ్యులకు దేవస్థానం ఈవో రమాదేవి, అర్చకస్వాములు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠం వద్ద పూజలు జరిపిన అనంతరం గర్భగుడిలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం శ్రీలక్ష్మీతాయారు అమ్మవారిని, శ్రీఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చకస్వాములు స్వామి వారి విశిష్టతను తెలిపి స్వామి వారి పట్టువస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తహసిల్దార్ శ్రీనివాసరావు, ఆర్ఐ నరసింహారావు, డీ.ఈ రవీంద్రరాజు, పర్యవేక్షకులు సాయిబాబా, అర్చకస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## పొదెంకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నేతలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::



హైద్రాబాద్‌లోని బొటానికల్ గార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యను టీడీపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. షేక్ అజీమ్, కొడాలి శ్రీనివాస్, అబ్బినేని శ్రీనివాస్, తాళ్ళూరి చిట్టిబాబు, కొడాలి వంటి, ముప్వ షరీన్, తదితరులు ఉన్నారు.

## సీపీఐ పార్టీలో చేరికలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం సిపిఐ డివిజన్ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, డివిజన్ కార్యదర్శి రావులపల్లి రవికుమార్ సమక్షంలో ప్రముఖ న్యాయవాది సాధనపల్లి సతీష్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన వివిధ పార్టీల నాయకులు సుమారు 100 మంది సీపీఐ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సాధనపల్లి సతీష్ మాట్లాడుతూ .. రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ పార్టీ చేస్తున్న పోరాటాలు, ఉద్యమాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పితాని మనోస్, చిట్టిపోతుల కృష్ణయ్య, కుక్కిరేణి అశోక్‌కుమార్, కంభం మెట్టు శ్రీనివాస్, చీదరగడ్డ శేఖర్, పసుపులేటి నాగు, నారపొంగ యేసు, ఎం.డీ.వలి, విద్యాసాగర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర లా సెక్రటరిని కలిసిన భద్రాచలం బార్ అసోసియేషన్‌బృందం


భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టీ.చైతన్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సచివాలంలో రాష్ట్ర లా సెక్రటరి ఆర్.తిరుపతిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీ.చైతన్య మాట్లాడుతూ .. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న స్పెషల్ అసిస్టెంట్ ఏజెంట్, సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ (మొబైల్‌కోర్టు)కు రెగ్యులర్ అధికారిని నియమించాలని, వారితో పాటు ఏజెన్సీలోని చట్టాలపై, కోర్టుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం, జరిగిందని ఆ వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన సెక్రటరీ .. తక్షణమే రెగ్యులర్ మేజిస్ట్రేట్‌ను నియమించడం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, హై కోర్టు న్యాయవాది టీ.వసంతరావు, భద్రాచలం న్యాయవాదులు పాయం రవివర్మ, యూ.గౌతమ్‌కుమార్ పాల్గొన్నారు.

## పొదెం వీరయ్యకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా పొదెం వీరయ్య హైద్రాబాద్‌లోని ఆ సంస్థ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్, పినపాక



నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్‌గాంధీలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. నిక్కార్సైన కాంగ్రెస్ వాదికు సముచిత హోదా దక్కడం హర్షణీయమని అన్నారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## సంత వేలంపాట ఖరారు

సారపాక, ప్రభాతవార్త :

సారపాక పంచాయతీ కార్యాలయం నందు శుక్రవారం ఉదయం 11 గంటలకు సంత వేలం పాట జరిగింది. ఈ వేలంపాటను డీఎల్‌పీవో సుధీర్, మండలపంచాయతీ అధికారి సునీల్, సారపాక గ్రామపంచాయతీకార్యదర్శి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా జర్పుల సురేష్ రూ.6,60,000లకు హెచ్చుపాటదారుడిగా పాడుకుని కైవసం చేసుకున్నాడు.



## సంత నిర్వహణకు స్థలం కేటాయించండి

### -డీఎల్‌పీవోను కోరిన అఖిలపక్షం నేతలు

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం సారపాక మేజర్ పంచాయతీలోని సంత నిర్వహణకు ప్రత్యేకమైన స్థలం కేటాయించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో డీఎల్‌పీవోకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ .. గాంధీనగర్ కనకదుర్గమ్మ గుడి బజార్ నందు గల ఎన్‌హెచ్ రోడ్డు పక్కన సంత నిర్వహించడం వలన చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని, గతంలో అదే ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు జరిగి, ఇద్దరు, ముగ్గురు చనిపోయారని అన్నారు. ఈ సందర్భంగా డీఎల్‌పీవో మాట్లాడుతూ .. రెండు, మూడు నెలల్లో శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీవో గ్రామపంచాయతీ కార్యదర్శి, సారపాక అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలి

### -దుమ్ముగూడెంలో వన మహోత్సవ కార్యక్రమం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తద్వారా మానవాళికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి జడ్పీటీసీ తెల్లం సీతమ్మలు అన్నారు. దుమ్ముగూడెం మండలంలో వన మహోత్సవ కార్యక్రమం ములకపాడు గ్రామపంచాయతీలో ఉన్న దుమ్ముగూడెం పీహెచ్‌సీలో శుక్రవారం అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పీటీసీలు మాట్లాడుతూ ... చెట్లను పెంచడం వల్ల ఆక్సిజన్ లభించి మానవాళి మనుగడకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎంపీడీవో ముత్యాలరావు, వైద్యాధికారి పుల్లారెడ్డి, ఈజీఎస్ ఏపీవో సుకన్య, సిబ్బంది వెంకటేష్, ఉషారాణి, పంచాయతీ కార్యదర్శులు సాహితి, ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ పదవులు పొందిన పొదెం వీరయ్య, బెల్లయ్యనాయక్‌లకు అభినందనలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఫారెస్టు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి బాధ్య తలను స్వీకరించి న భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య, తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ ట్రైబల్స్ కో.ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డా.బెల్లయ్యనాయక్‌లకు టీపీసీసీ ఎస్టీ సెల్ స్టేట్ కో.ఆర్డినేటర్ దుమ్ముగూడెం మండలం సీతానగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు తెల్లం నరేష్ వారిద్దరిని కలిసి అభినందించారు. హైద్రాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఇరువురిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయన పుష్పగుచ్చాన్ని అందించారు. వీరిద్దరి ఆధ్వర్యంలో ఏజెన్సీలోని ప్రజలకు మంచి జరుగుతుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పదవులను కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సహచర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# వ్యయాన్ని తగ్గించి - ఉత్పత్తిని పెంచితేనే సంస్థకు మనుగడ, పురోగతి



కొత్తగూడెం సింగరేణి, (ప్రభాతవార్త): బొగ్గు ఉత్పత్తి ఖర్చులను తగ్గించి – ఉత్పత్తిని పెంచడంతో పాటు నూతన ఆదాయ మార్గాలకు చోటిచ్చినప్పుడే సింగరేణి సంస్థ మనుగడ, పురోగతి సాధ్యపడుతుందని సంస్థ జనరల్ మేనేజర్లు (జీఎంలు) వివరించారు. సింగరేణి కార్పొరేట్ హెచ్ఆర్డీ అండ్ ఐఆర్‌పీఎం డిపార్టమెంట్ల ఆధ్వర్యంలో వివిధ ట్రేడ్ యూనియన్ల నాయకులకు సంస్థ స్థితిగతులు – ప్రాజెక్టులు, భవిష్యత్తు – ఉత్పత్తి ప్రణాళికలపై ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం ఇల్లెందు క్లబ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్ బీఆర్.దీక్షితులు, జీఎం(ఎంఎస్) టి.సురేశ్‌బాబు, జీఎం (పీఅండ్‌పీ) కే.సాయిబాబు, జీఎం (ఎఫ్అండ్ఏ) ఎం.సుబ్బారావు, జీఎం (హెచ్ఆర్‌డీ) వీసం కృష్ణయ్య, గుర్తింపు సంఘం (ఏఐటియుసీ), ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియుసీ), బీఎంఎస్, హెచ్ఎంఎస్, సీఐటియు, టీబీజీకేఎస్, సీఎంఓఏఐ సంఘాల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ఉద్దేశించి జీఎం దీక్షితులు మాట్లాడుతు సంస్థ సీఎండీ బలరామ్, డైరెక్టర్ (పా), ఆపరేషన్ శ్రీనివాస్‌ల సూచనల మేరకు నూతన గనులు, ఉత్పత్తి ప్రణాళికలపై యూనియన్ ప్రతినిధులు, అధికారుల సంఘ నాయకులకు అవగాహనను కల్పించి తద్వారా సంస్థ అభివృద్ధిలో సమిష్టి సహకారాన్ని సాధించాలని లక్ష్యంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీఎం సాయిబాబు మాట్లాడుతు ప్రస్తుతం ఉన్న భూగర్భ – ఉపరితల గనుల్లో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకొని ఉత్పత్తిని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బొగ్గు ఉత్పత్తితో పాటు థర్మల్, సంప్రదాయేతర విద్యుత్ (సౌర, పంప్డ్ స్టోరేజ్) ఉత్పత్తి రంగాల్లో వ్యాపారాలను విస్తరిస్తేనే ప్రస్తుత పోటీ ప్రపంచంలో సింగరేణి సంస్థకు మనుగడ, పురోగతి ఉంటుందన్నారు. ఎంఎండీఆర్ యాక్టు-1957పై అవగాహనను కల్పించారు. జీఎం సురేశ్‌బాబు మాట్లాడుతు కార్మికులు, ఉద్యోగుల పనిగంటలు, యంత్రసామర్థ్యాలను ఉత్పత్తిలో పూర్తిస్థాయిలో వినియోగించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఉద్యోగులు విధులకు గైర్హాజరు కాకుండా యూనియన్ ప్రతినిధులు వారిని చైతన్యపరచాలన్నారు. జీఎం సుబ్బారావు సంస్థ ఆర్థిక స్థితిగతులు, ఆర్థికబలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం(ఐఈ) సీహెచ్.వెంకయ్య, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## గిరిజన ప్రాంత విద్యార్థులకు ఉన్నతస్థాయి విద్యను అందించిన మహనీయుడు కేఎల్ఆర్



కొత్తగూడెం, జూలై 12 - (ప్రభాతవార్త): ఏజెన్సీ ప్రాంతంలో మూడు దశాబ్దాల క్రితం విద్యాసంస్థలు నెలకొల్పి ఎంతో మంది గిరిజన ప్రాంత విద్యార్థులకు ఉన్నతస్థాయి విద్యను అందించిన మహనీయుడు కే.లక్ష్మారెడ్డి అని జెడ్పీ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. కేఎల్ఆర్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ కే.లక్ష్మారెడ్డి 13వ వర్ధంతిని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని కేఎల్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొత్తగూడెంలో ప్రైవేట్ విద్యారంగంలో విద్యాసంస్థలు లేని సమయంలో ఎంతో ధైర్యంతో ముందుకొచ్చి ఇంటర్మీడియట్, నర్సింగ్, ఇంజనీరింగ్ కాలేజీలు ఏర్పాటు చేసి ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్ది ఈ సమాజానికి అందించారన్నారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులందరికీ ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు ఆళ్ల మురళి, పాల్వంచ పెద్దమ్మతల్లి గుడి కమిటీ ఛైర్మన్ మహిపతి రామలింగం, టీఆర్ఎస్ నాయకులు నాగేంద్ర త్రివేది, కాంట్రాక్టర్ వై.శ్రీనివాస్‌రెడ్డి, ముక్తేవి గిరీష్ పాల్గొన్నారు.

## కొత్తచట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: సీఐ




జూలూరుపాడు, జూలై 12 - (ప్రభాతవార్త): ఇటీవల మారునపలు జరిగిన కొత్త చట్టాలపై శుక్రవారం జూలూరుపాడులో సీఐ ఇంద్రసేనారెడ్డి ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ప్రతీ వాహనదారుడు వాహనాలు నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్సుతో పాటు వాహనాలకు సంబంధించిన పత్రాలు ఉండాలని, డ్రైవింగ్ లైసెన్సు లేకపోతే ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. వాహన ప్రమాదాలు జరిగినప్పుడు ధ్రువ పత్రాలు సరిగా లేకపోవడం, డ్రైవింగ్ లైసెన్సు లేకపోవడం యవల్ల బాధితులకు అన్యాయం జరుగుతుందని, వాహన దారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సుతో పాటు వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



జూలూరుపాడు, జూలై 12 - (ప్రభాతవార్త): స్థానిక పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ముగ్గురు ఉపాధ్యాయులను శుక్రవారం పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. శాలువ కప్పి సన్మానించారు. గత 13 సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేస్తున్న దారావత్ భాస్కర్ బదిలీపై వెళ్తూ పాఠశాలకు ఎల్ఈడీ టీవీని అందజేశారు. అదే విధంగా బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయురాలు వాకపల్లి గీత తరగతి గదులకు గోడ గడియారాలను, మరో ఉపాధ్యాయురాలుస్వర్ణ పాఠశాలకు ఆరు కుర్చీలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకట్, కాంప్లెక్స్ హెచ్ఎం వెంకట నరసయ్య, సీనియర్ ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డుల్లో ఫ్రైడే డ్రైడే



కొత్తగూడెం అర్బన్, జూలై 12 - (ప్రభాతవార్త): మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు గాజులరాజం బస్తీలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామి సూచనలతో కౌన్సిలర్ సాహేరాబేగం ఆధ్వర్యంలో వార్డులో ఇంటింటికి తిరిగి వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. మొదటిగా మీ ఇంటి చుట్టూ ఆవరణలో ఉన్నటువంటి కొబ్బరి బోండా లలో, పూల కుండీలు, కూలర్లలో, టైర్లలో నీటిని నిల్వ ఉంచకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు జవాన్ నవీన్, ఆర్‌పీ రాజకుమారి, ఒబీ సరోజ, బస్తీ మహిళలు పాల్గొన్నారు.

## సవరణలతో గృహజ్యోతి పథకం పొందండి

చండ్రుగొండ, జూలై 12 - (ప్రభాతవార్త): అర్హత ఉన్నా ధరకాస్తు సమయంలో తప్పులు దొర్లి కొందరికీ గృహజ్యోతి పథతకం అందడం లేదని, అటువంటి వారు స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో ధరఖాస్తు చేసుకోవాలని విద్యుత్ శాఖ డీఈ నందయ్య, ఎంపీడీవో అశోక్‌లు కోరారు. వీరు శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎడిట్ ఆప్షన్ విధానాన్ని ప్రారంభించారు.



డీఈ మాట్లాడుతూ.. ప్రజాపాలన ధరఖాస్తుల్లో సర్వీస్ నంబర్ తప్పుగా వేయడంతో డివిజన్‌లో అర్హత ఉన్న వేలాది మంది వినియోగదారులకు ఈ పథకం అందడం లేదని, వీరితో పాటు ఇళ్ల మారి న వారు సైతం పథకం కోసం తిరిగి ధరఖాస్తు చేసుకోవాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ యాసిన్, ఏఈ నరసింహారావు పాల్గొన్నారు.

## ఎస్టీ హాల్ విద్యార్థులకు దుస్తులు పంపిణీ

చండ్రుగొండ, జూలై 12 - (ప్రభాతవార్త): మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులకు శుక్రవారం స్థానిక ఎంపీడీవో అశోక్ యూనిఫాం దుస్తులు అందజేశారు. పాటశాలలో 3వ తరగతి నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న 120 మంది విద్యార్థినులకు రెండు జతల దుస్తులతో పాటు జత బూట్లు, ఒక జత చెప్పులు అందించారు. అనంతరం పాఠశాలలోని వసతులను పరిశీలించారు. టాయిలెట్స్ నుంచి వచ్చే నీరు బయటకు పోయేందుకు డ్రైనేజీని నిర్మించాలని ప్రిన్సిపాల్ సునీత ఎంపీడీవో దృష్టికి తీసుకొచ్చారు. డ్రైనేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఐటీడీఏ పీవో దృష్టికి తెచ్చి డ్రైనేజీ నిర్మాణానికి కృషి చేస్తామని ఎంపీడీవో అన్నారు.

## 19వ వార్డులో పారిశుధ్యపనులు



కొత్తగూడెం టౌన్, జూలై 12 - (ప్రభాతవార్త): ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదేశాల మేరకు కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్ల సూచనలతో మేదరబస్తీ 19వ వార్డులో ఇంటింటికి తిరిగి పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. మొదటిగా మీ ఇంటి చుట్టూ ఆవరణలో ఉన్నటువంటి కొబ్బరిబొండాలలో, పూల కుండీలు, కూలర్లలో, టైర్లలో నిల్వ ఉన్న నీటిని పారబోయాలని సూచించారు. దోమలు వృద్ధిచెందకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండి నరసింహారావు, జవాన్ లక్ష్మణ్, అంగన్‌వాడీ టీచర్లు సత్యవతి,లక్ష్మీ, ఆర్‌పీ రాధిక పాల్గొన్నారు.

## అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

చండ్రుగొండ, జూలై 12 - (ప్రభాతవార్త): కిన్నెరసాని ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ (ఎఫ్‌పీసీ) చండ్రుగొండ మండలంలో పనిచేసేందుకు, ఎఫ్‌పీసీ కంపెనీలో సీఈవోగా పనిచేసేందుకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు కోరుతున్నట్లు ఏపీఎం సంతోష్‌కుమార్ తెలిపారు. అగ్రికల్చర్‌లో డిగ్రీ పూర్తి చేసి ఉండాలని లేదా అగ్రికల్చర్‌లో మార్కెటింగ్ అనుభవం కలిగి ఉండాలని చెప్పారు. ఈ నెల 17వ తేదీ వరకు మహాలక్ష్మీ మండల సమాఖ్య కార్యాలయంలో స్వయంగా ధరఖాస్తులు అందజేయాలని సూచించారు.



## టాటా ఇంట్రా వాణిజ్య వాహనాల విజయోత్సవ్ సమావేశం విజయవంతం



**చుంచుపల్లి, జూలై 12 - ప్రభాతవార్త:**
మోరంపల్లి బంజర క్రికెట్ స్టేడియంలో టాటా మోటార్స్ యొక్క ప్రముఖ డీలర్ హౌసింగ్‌బోర్డులో ఉన్న జాస్పర్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ షోరూం ఆధ్వర్యంలో టాటా ఇంట్రా వాణిజ్య వాహనాల విజయోత్సవ సక్సెస్ మీట్ విజయవంతంగా జరిగింది. వినియోగదారులు కస్టమర్లు, డ్రైవర్లు ఫైనాన్స్ కంపెనీల వారు పాల్గొని విజయవంతం చేశారు. టాటా మోటార్స్ నుంచి స్వరూప్, జాస్పర్ నుంచి శ్రీనివాసరావులు పాల్గొని మాట్లాడుతూ... టాటా వాహనాల లాభాలు, ఉపయోగాలు, దృఢమైన ఇంజన్ దృఢమైన చాసిస్ అత్యధిక మైలేజ్ రీసెల్ వాల్యూ తక్కువ వడ్డీ రేట్లు, ఎక్స్ఛేంజ్ సౌకర్యాలు కలిగి ఉంటాయని, మంచి సర్వీసు, మంచి వారంటీలు ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో శ్రీకాంత్, జాహీద్, వెంకటాచారిలు పాల్గొన్నారు.

## బలవంతపు రిటైర్మెంట్‌లు ఆపాలి

**కొత్తగూడెం అర్బన్, జూలై 12 - ప్రభాతవార్త:**



బలవంతపు రిటైర్మెంట్లు ఆపాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని యూఈఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకిరెడ్డి నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏడు రోజులుగా కొనసాగుతున్న అంగన్‌వాడీల రిలే దీక్షలను ఏడవ రోజు దీక్షలను ప్రారంభిస్తూ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకిరెడ్డి నరసింహారావు మాట్లాడుతూ...అంగన్‌వాడీ టీచర్లు, పేద ప్రజలకు విద్య అతిచిన్న వయస్సు పిల్లలకు మొదటి ప్రాథమిక విద్య అంగన్‌వాడీ కేంద్రంలోని అందుతుందని, ప్రైమరీ టీచర్లతో సమానం అని చెప్పిన ప్రభుత్వం ప్రైమరీ టీచర్లకు ఇస్తున్న సమాన జీతం ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటమ్మ, పద్మ, సరోజ, అశ్విని, రిటైర్మెంట్ అయ్యే వారు జయమ్మ, భాగ్యమ్మ, శాంతమ్మ, వై.లక్ష్మిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల సమస్యల పట్ల నిబద్ధతతో పనిచేయాలి: కంచర్ల



**కొత్తగూడెం, జూలై 12 - ప్రభాతవార్త:**
ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల సమస్యల పట్ల నిబద్ధతతో పనిచేయాలని జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. చుంచుపల్లి ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ చివరి జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల సమస్యల పట్ల వెంటనే స్పందించి సమస్యల పరిష్కారంలో నిబద్ధతతో పనిచేయాలని కోరారు. ప్రజా ప్రతినిధులు ప్రరజల అవసరాల కోసం అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి ఎన్నో రకాల స్కీములను, అభివృద్ధి పథకాలను మంజూరు చేయిస్తుంటామని, వాటిని సక్రమంగా అమలు చేసి అర్హులైన ప్రజలకు అందించే బాధ్యత ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులపైనే ఉందని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ బదావత్ శాంతి, ఎంపీటీసీలు, ఎంపీడీవో అశోక్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏజెన్సీలో విద్యావ్యాప్తికి లక్ష్మారెడ్డి చేసిన కృషి మరువలేనిది: సాబీర్‌పాషా



**పాల్వంచ, జూలై 12 - ప్రభాతవార్త:**
కేఎల్‌ఆర్ విద్యాసంస్థల అధినేత, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు, అమరజీవి కాటిరెడ్డి లక్ష్మారెడ్డి (కేఎల్‌ఆర్) 13వ వర్ధంతి సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. శుక్రవారం స్థానిక కేఎల్‌ఆర్ ఘాట్ వద్ద లక్ష్మారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొత్తగూడెం - పాల్వంచ ఏజెన్సీలో విద్యా వ్యాప్తికి లక్ష్మారెడ్డి చేసిన కృషి మరువలేనిదని అన్నారు. లక్ష్మారెడ్డి మొదటి నుంచి పోరాట పటిమ కలిగిన వ్యక్తిగా ఒకప్పుడు విద్యార్థి నాయకుడిగా పేద విద్యార్థుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంగా అనేక విద్యా సంస్థలను స్థాపించి పేద విద్యార్థులకు విద్యనందించిన వ్యక్తి అని అన్నారు. పేదల కష్టాలు, బాధలు తెలిసిన మహోన్నత వ్యక్తి లక్ష్మారెడ్డిని ఎందరో పేద విద్యార్థులకు విద్యను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దిన లక్ష్మారెడ్డి అడుగుజాడల్లో నేటితరం నడుచుకుంటూ సేవా దృక్పదంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్యాల విశ్వనాథం, నరాటి ప్రసాద్, అడుసుమల్లి సాయిబాబు, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, డి.సుధాకర్, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనిగరపు శ్రీనివాస్, ముత్యాల కిరణ్‌కుమార్, ఎండి పాషా, జకరయ్య, ఆదినారాయణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం

**పాల్వంచ రూరల్, జూలై 12 - ప్రభాతవార్త:**



మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి గుడిలో శుక్రవారం సందర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలతో, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమరినపంచారు. అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రజినికుమారి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు - పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ టౌన్, జూలై 12 - ప్రభాతవార్త:**
అయ్యప్పస్వామి జన్మనక్షత్రమైన ఉత్తరానక్షత్రం సందర్భంగా పాల్వంచలోని పేరొందిన అయ్యప్పస్వామి దేవాలయంలో జరిగిన పూజల్లో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. దేవాలయం పూజారి బృందావనం నర్సింహామూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు బందెల శ్రీనివాస్, కనగాల రాంబాబు, మిర్యాల కమలాకర్, కాల్వ భాస్కర్‌రావు, మేడిది సంతోష్‌గౌడ్, మల్లెల నాగేందర్, ఎన్‌పీ చారీ, కొండం వెంకన్న, కందుకూరి రాము, వెంకటేశ్వరరావు, దారా చిరంజీవి, రాంబాబు, గంధం నరసింహారావులు పాల్గొన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ

## రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా పొదెం వీరయ్య



**పాల్వంచ, జూలై 12 - ప్రభాతవార్త:**
రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్యకు అరుదైన గౌరవం దక్కింది. శుక్రవారం హైదరాబాద్ కొండాపూర్ బొటానికల్ గార్డెన్స్‌లో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు పుష్పగుచ్ఛం అందించి, శాలువ కప్పి సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఎందరో పేద విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్దిన విద్యావేత్త కేఎల్‌ఆర్: కొత్వాల



**పాల్వంచ, జూలై 12 - ప్రభాతవార్త:**
ఎంతో మంది పేద విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్ది వారిని సమాజంలో సముచిత స్థానం కల్పించిన విద్యావేత్త లక్ష్మారెడ్డి అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కేఎల్‌ఆర్ విద్యాసంస్తల వ్యవస్థా అధ్యక్షుడు డాక్టర్ కే.లక్ష్మారెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భాగంగా ఆయన విగ్రహానికి కొత్వాల పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పాల్వంచ ప్రాంతంలో వందలాది విద్యార్థులు కేఎల్‌ఆర్ వల్ల నేడు ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. ఆయన కుటుంబ సభ్యులు, సతీమణి నాగమణి, కుమారుడు, కుమార్తె, సోదరులు శంకర్‌రెడ్డికి, గోవిందరెడ్డికి, మేనల్లుడు మధుసూధన్‌రెడ్డిలకు సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జాలె జానకీరెడ్డి, కాల్వ భాస్కర్‌రావు, బాలినేని నాగేశ్వరరావు, చింతా నాగరాజు, కందుకూరి రాము, వై.వెంకటేశ్వరరావు, ఒలపల్లి రాంబాబు, పిలకా రమేష్, మల్లికార్జున్, వాసుమళ్ల సుందర్‌రావు, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.



## విద్యార్థి దశనుండియే అలవర్చుకోవాలి

*గార్ల, జులై12 (ప్రభాతవార్త):*



విద్యార్థి దశనుండియే ప్రతిఒక్కరు ప్రశ్నించే తత్వాన్ని నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని ఎస్సై ఎన్.జీనత్‌కుమార్, పాఠశాల కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్ అన్నారు. స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో నిర్వహించిన స్టుడెంట్ కౌన్సిల్ ఎలక్షన్ కార్యక్రమంలోఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డి, ప్రిన్సిపాల్ పి.రమేష్, ఉపాధ్యాయులతో కలిసి ఎలక్షన్ పక్రియను ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు సమాజంలో ఉన్నతస్థాయిలో ఎదగాలంటే విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, ఈదశలోనే ఉపాధ్యాయులు అందించే విజ్ఞానంతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. నాయకత్వ లక్షణాలను మెరుగు పరుచుకున్నప్పుడే పాఠశాలలో విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడుతు, విద్యార్థి దశ క్రమశిక్షణతో బాధ్యతలను అలవర్చుకోవడం జరుగుతుందని దీంతో తనకుతాను ఎదుగుతూ సమాజం ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడటమే కాక నలుగురు ఎదుగుదలకు సహకరించాలనే దృక్పదం ఏర్పడుతుందన్నారు. లీడర్‌షిప్ విధానంతో ఇంట్లో తల్లిదండ్రు లకు అన్నివిధాల సహకారం అందించాలనే ఉద్దేశ్యం మెరుగుపరుచుకోవడమే కాక ఉపాధ్యాయులతో మెలిగే సత్సంబందాలు, తోటి విద్యార్థుల పట్ల స్నేహభావం పెరుగుతుందని సూచించారు. కృషిపట్టుదలతో క్రమశిక్షణతో చదివి విజ్ఞానవంతులుగా ఎదుగుతూ బవగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. విద్యార్థిదశలో నిర్వహించే ఎన్నిక విధానంతో దేశభవిష్యకు తోడ్పడే మంచి నాయకత్వ లక్షణాలున్న నాయకుడిని ఎన్నుకోవడానికి ఉపయోగపడుతాయని, ఎన్నికల వాతావరణాన్ని తలపించే విధంగా నిర్వహించడం అభినందించవచ్చని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులున్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం



*బచ్చన్నపేట, జూలై 12 (ప్రభాతవార్త):*

మండలంలోని రామచంద్రాపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కే.శమ్మోహన్‌రాజు, ఉషారాణి బదిలీపై వేరే పాఠశాలకు వెళ్లారు. ఈసందర్భంగా పాఠశాలకు చేసిన సేవలకు గాను విద్యాబోధనకు గాను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాఠశాల నుంచి వెళ్లుతున్న వారికి శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా శమ్మోహన్‌రాజు పాఠశాలకు పదివేల రూపాయలు విరాళం అందచేశారు. విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం మండల నోడ్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ శమ్మోహన్‌రాజు, ఉషారాని సేవలు ఎంతో విలువైనవని వారు కొనియాడారు.

## పరిశ్రమ స్థాపనకు భూ పరిశీలన



*ఎర్రుపాలెం, జూలై 12, (ప్రభాతవార్త):*

ఉప ముఖ్యమంత్రి భట్టి చొరవతో మండలంలోని రేమిడిచర్ల గ్రామంలో సర్వే నెంబర్ 372తో పారిశ్రామిక వాడకు కేటాయించిన 53.18గుంటల ప్రభుత్వ భూమిని శుక్రవారం కేంద్ర ప్రభుత్వాధికారులు పరిశీలించారు. డ్రోన్ల సహాయంతో పనిచేయనున్న పరికరాలను పరీక్షించేందుకు ఆసియాలోనే మొట్టమొదటిగా పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రం ఏర్పాటు అనుకూల వాతావరణం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ అధికారులతో జిల్లా కలెక్టర్ ముజామిల్‌ఖాన్ జమలాపురం గ్రామంలో గల వాసిరెడ్డి కళ్యాణ మండపంలో సమావేశమయ్యారు. ఎర్రుపాలెం మండలంలో జాతీయ రహదారి రానుందని, ఏపీ రాష్ట్రానికి రాజధానికి దగ్గరగా ఈ ప్రాంతం ఉందని రైల్వే జోన్ కూడా రానుండటంతో ఈ ప్రాంతం అన్ని విధాలా డ్రోన్ పరీక్షా కేంద్రానికి అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గణేష్, తహశీల్దార్ ఎం ఉషా, శారదా, ఆర్ఐలు రవికుమార్, రాజశేఖర్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం చొరవతో చెక్కులు పంపిణీ



*ఎర్రుపాలెం జూలై 12, (ప్రభాతవార్త):*

ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. లబ్దిదారులు సగ్గుర్తి వెంకటనారయాణ రూ. 49వేలు, వాగదాని శిరీష రూ. 60వేలు, షేక్ షాహీన రూ. 45వేలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉక్షులు బండారు నర్సింహారావు, సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, నియోజకవర్గం యూత్ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్‌గాంధీ, ఎర్రుపాలెం టౌన్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, క్లస్టర్ ఇన్‌చార్జ్ గూడేటి బాబురావు, షేక్ బాజీ, దేవరకొండ ఏడు కొండలు, రేఖా నాగరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటాలు



*బోనకల్, జులై 12, (ప్రభాతవార్త)*

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న ఛాంపియన్ సంఘం టీఎస్ యుటిఎఫ్ అని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వి.రాంబాబు అన్నారు. యుటిఎఫ్ సభ్యత్వం, జనరల్ ఫండ్ క్యాంపెయిన్‌లో భాగంగా బోనకల్‌లో మండలంలోని పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. స్కావెంజర్ సమస్య వలన పాఠశాలల్లో పరిశుభ్రత కొరవడుతుఉందని, వెంటనే స్కావెంజర్లను నియమించాలని కోరారు. బదిలీలు కోరుకోని రిలీవ్ కాని ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని విన్నవించారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. గురుకుల సమయాన్ని మేధావులు, ఉపాధ్యాయ సంఘాల సూచనలకు అనుగుణంగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కెజిబీవి ఉపాధ్యాయులకు బేసిక్ పే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సదాబాబు, మండలాధ్యక్షులు బి.ప్రీతం, మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు గోపాలరావు, మండల ఉపాధ్యక్షురాలు సౌభాగ్యలక్ష్మి, నిర్మల కుమారి, మండల కార్యదర్శి పి.నర్సింహారావు, ఏ. పుల్లారావు, చిన్న రంగారావు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు కె. లక్ష్మణ్‌రావు, నాగ మహేష్, జి.శ్రీనివాసరావు, నాగేందర్, యోహాన్, నర్సింహారావు, కమలాకర్, శ్రీనివాస్, పివి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ప్రజానాట్య మండలి రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు

*ఖమ్మం కల్చరల్, జులై 12, (ప్రభాతవార్త):*

ప్రజానాట్యమండలి రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు శుక్రవారం ఖమ్మంనగరంలో సుందరయ్యభవనంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రజా నాట్యమండలి పతాకాన్ని ఖమ్మం జిల్లా సీనియర్ కళాకారులు చెరుకుపల్లి వెంకటేశ్వర్లు జెండా ఎగురవేసి ప్రారంభించారు. అనంతరం అమర కళాకారులకు విప్లవ జోహర్లు అర్పించి గీతాలాపన చేశారు. ప్రారంభ సభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నామ లక్ష్మినారాయణ అధ్యక్షతన జరిగింది. ప్రజాస్వామ్య పరిరక్షణకై లౌకికవాద దృక్పదంతో పనిచేసే సాంస్కృతిక శక్తులన్నింటిని కలుపుకొని సాంస్కృతిక ఉద్యమాన్ని బలోపేతం చేయాలని ప్రజానాట్యమండలి తెలంగాణ రాష్ట్ర తొలి అధ్యక్షులు కె.దేవేంద్ర పిలుపునిచ్చారు. ఈ ప్రారంభ సభలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టా నరసింహ, సీనియర్ నాయకులు ఏఎస్‌కుమార్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ వేల్పుల వెంకన్న, అవ్వారి గోవర్దన్, వేముల సదానంద్, ఎంజె వినోద్‌కుమార్, ఆశన్న, గద్దం గణేష్, నక్క సైదులు, ప్రజా రచయిత రౌతు రవి, గుమ్మడి నరసయ్య, ఖమ్మం జిల్లా నాయకులు నందిగామ కృష్ణ మారుతి కొండల్ పాల్గొన్నారు.

### శ్రీపూరిజగన్నాథ స్వామి రథయాత్ర ను విజయవంతం చేయాలి

*గార్ల, జులై12 (ప్రభాతవార్త):*

శ్రీపూరి జగన్నాథస్వామి రథయాత్రను పురస్కరించుకొని నేడు శనివారం శ్రీరామదండు 108కమిటి, గణేష్‌యువజన కమిటి, వర్తకసంఘం కమిటి ఆధ్వర్యంలో గార్లఇస్కాన్ కమిటి మహబూబాబాద్ జిల్లాలోనే మొట్టమొదటి సారిగా గార్లలో భక్తిశ్రద్దలతో నిర్వహించనున్న శ్రీపూరి జగన్నాథ స్వామి రథయాత్రలో హిందువులందరు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని ఇస్కాన్, రామదండు108, గణేష్‌యువజన, వర్థకసంఘం కమిటీలు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

# మొక్కలు నాటి పర్యవరణాన్ని కాపాడుకోవాలి

*గార్ల, జులై12 (ప్రభాతవార్త):*

సమాజంలో పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతిఒక్కరు విధిగా మొక్కలు నాటి పర్యవరణాన్ని కాపాడుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రూపన్ గోవిందరావు అన్నారు. వనమహోత్సవంలో భాగంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో వనమహోత్సవం నిర్వహించి విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతియేటా వాతావరణ కాలుష్యం పెరిగిపోతుందని, మానవుడి ఆరోగ్య మనుగడకు చెట్లు ఎంతగానో తోడ్పడుతాయని సూచించారు. పచ్చని మొక్కలు సమాజ ప్రగతికి మెట్లని, రానున్న భవిష్యత్ తరాలకు కాలుష్యరహిత సమాజాన్ని అందించడం ప్రతిఒక్కరి బాధ్యతని గుర్తెరుగాలని సూచించారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మొక్కలు నాటి నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాలని అప్పుడే మనలక్ష్యం ఫలిస్తుందని సూచించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అడపాల ప్రసాదరావు, అధ్యాపకులు రఘుబాబు, వేముల రవీందర్, ఆనందకుమార్, జోగ్యానాయక్, సత్యనారాయణ, గొడుగు సోమన్న, టి.నాగేశ్వరావు, యు.రాంబాబు, శ్రీనివాస్, సుజాత, స్రవంతి, సంధ్య, విద్యార్థులు, తదితరులున్నారు.



# 'రైల్వే అండర్‌బ్రిడ్జి' హుళక్కేనా..

-మూడోలైన్ పనులు పూర్తవుతున్నా ఊసేలేని వైనం
-కరోనా'తో రద్దయిన రైళ్ళకు పునరుద్ధరణ లేనట్లేనా
-దేశాన్ని చుట్టే రైల్వేకారిడార్ ఉన్నా ప్రయాణానికి నోచని స్థితి
-ఎండమావులుగానే నేతల హామీలు



**మధిర, జూలై12 ప్రభాతవార్త**

సుధీర్ఘకాలంగా మధిర ప్రాంత ప్రజలకు ఎన్నికల వాగ్ధానాలుగా హామీలుగా మిగిలిపోతున్నమధిర నియోజకవర్గ పరిధిలో దేశంలోని అన్నిప్రాంతాలను అనుసంధానం చేసే దక్షిణమధ్యరైల్వే కారిడార్ ఉన్నా ఈప్రాంత వాసులకు ప్రయాణం చేసే భాగ్యంమృగ్యం...కరోనా మహమ్మారితో రైళ్ళను రద్దుచేసి, పలురైళ్ళకు హాల్టింగ్‌ను నిలుపుదల చేసిన రైల్వేశాఖ తిరిగి పునరుద్దరించకపోవడంతో సుదూరప్రాంతాలకు వెళ్ళాల్సిన ప్రయాణీకుల పరిస్థితి నరకప్రాయంగా మారింది...సుమారు 20ఏళ్ళుగా నేతల హామీలకే పరిమితమైన అండర్‌బ్రిడ్జి నిర్మాణంకై ఏడాదిన్నరక్రితం అనుమతులు మంజూరయ్యాయంటూ హడావుడి చేసిన నాయకుల మాటలు చేతల్లో అడుగుముందుకు పడలేదు...మధిర నియోజకవర్గం పరిధిలోని ఎర్రుపాలెం, మధిర, బోనకల్, చింతకాని మండలాల మీదుగా దక్షిణమధ్యరైల్వేకారిడార్ ఉంది. అంతరాష్ట్రసరిహద్దు ప్రాంతాల ప్రజలతో పాటు ఈప్రాంతాల ప్రయాణీకులు ప్రయాణాల కోసం మధిర రైల్వే స్టేషన్ ద్వారా ప్రయాణాలు చేస్తుండడం జరుగుండేది. అయితే కరోనా నేపథ్యంలో దేశవ్యాప్తంగా రైల్వేశాఖ పలురైళ్ళను రద్దుచేయడం, మరికొన్నింటిని కొన్ని స్టేషన్లలో హాల్టింగ్‌లు ఇవ్వడంతో విజయవాడ-ఖాజీపేట-సికింద్రాబాద్, విజయవాడ-వైజాగ్-తిరువతి-చెన్నయ్‌లకు ప్రయాణించేందుకు యాలంటే ఇబ్బందులు పడుతున్నారు వీలుగా ఉన్న పలురైళ్ళను మధిరలో హాల్టింగ్‌ను రద్దుచేసింది. క్రమేనా అన్ని రైళ్ల రాకపోకలను పునరుద్దరించిన రైల్వేశాఖ మధిర స్టేషన్‌లో హాల్టింగ్ ఉండే రైళ్ళవిషయంలో మాత్రం చొరవచూపలేదు. దీంతో గడిచిన మూడేళ్ళుగా మధిర ప్రాంత ప్రజలు ఎంపిలకు, కేంద్రమంత్రులకు విన్నవించుకోవడం, వారు కేంద్రరైల్వేమంత్రిని కలిశామని, సానుకూలంగా స్పందించారంటూ ప్రకటనలు చేయడం పరిపాటిగా మారినా, ఇప్పటివరకు గతంలో ఆగిన రైళ్ళకు హాల్టింగ్‌లు కాని, కొత్త రైళ్ళ నిలుపుదల కాని జరుగలేదు. దీనికి తోడు మధిర పట్టణంలోని ప్రజలకు ప్రధాన సమస్యగా ఉన్న రైల్వేఅండర్‌బ్రిడ్జి నిర్మాణంపై కూడా 20ఏళ్ళ కాలంగా ఖమ్మం ఎంపిలుగా ప్రాతినిధ్యం వహించిన ప్రజాప్రతినిధులు ఎన్నికల వాగ్ధానాలు చేయడం, వారి మాటలను ప్రజలు నమ్మడం పరిపాటిగా మారింది. గతేడాదిన్నర క్రితం కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి చొరవతో అండర్‌బ్రిడ్జి పనులకు అనుమతులు వచ్చాయని భాజపా రాష్ట్రనాయకులు మధిరలో పత్రికలకు ప్రకటనలు ఇవ్వడం జరిగినా నేటికి అచరణలో అడుగుపడలేదు.

**తక్షణమే స్పందించాలి :**

రైల్వేశాఖ మూడోలైను పనులను చేపట్టేక్రమంలో అండర్‌బ్రిడ్జి పనులను పూర్తిచేస్తారన్న ప్రచారంతో ఆశపడ్డ ప్రజలకు నిరాశే మిగిలింది. మూడోలైను నిర్మాణం దాదాపుగా ఈప్రాంతంలో పూర్తికానున్న స్థితిలో కూడా ఈఅండర్‌బ్రిడ్జి అంశం ఊసే లేకపోవడం ప్రజాప్రతినిధులు, నాయకుల పాలనా, హామీల అమలుపై నిబద్దత ఏమేరకు ఉందో వెల్లడిస్తోంది. అలాగే ఖమ్మం పార్లమెంట్‌పరిధిలో ఖమ్మం తరువాత అత్యంత ప్రాధాన్యత కలిగిన స్టేషన్‌గా ఉన్న మధిర స్టేషన్‌ను అభివృద్ధి పనుల కింద నిధులు కేటాయించడం జరిగినా, ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్ట్ రైళ్ళరాకపోకలలో హాల్టింగ్‌ను కల్పించకపోవడం వలన ఈప్రాంత ప్రజలకు స్టేషన్ ఉండీ ఉపయోగం లేని పరిస్థితి. ఇప్పటికైనా రాష్ట్ర కేంద్రప్రభుత్వాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు స్పందించి రైల్వేశాఖ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా చొరవచూపాలని, ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్ట్ రైళ్ళతో పాటు ఖాజీపేట- విజయవాడ జంక్షన్ల మధ్య ప్యాసింజర్ రైళ్ళను పునరుద్దరించాలని అన్నివర్గాల ప్రజలు కోరుతున్నారు.



## శ్రీ సాయినాథునికి తేనె, నెయ్యితో అభిషేకం

**ఖమ్మం కల్చరల్, జులై 12, ప్రభాతవార్త:**

ఖమ్మంనగరంలోని గాంధీచౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిరంలో 11రోజుల పాటు నిర్వహించనున్న గురుపౌర్ణమి వేడుకలు 2వ రోజు శుక్రవారం శ్రీసాయినాథునికి తేనె, నెయ్యితో అభిషేకం నిర్వహించారు. శ్రీ సత్యసాయి భజన మండలి, ఖమ్మం వారిచే నగర సంకీర్తన ఘనంగా అనంతరం గణపతిపూజ, మంటప ఆరాధన, అష్టలక్ష్మిహోమం, భక్తి శ్రద్దలతో నిర్వహించారు. సాయిహారతలు, నీరాజన మంత్రపుష్పము, చతుర్వేదస్వస్తి, పవళింపుసేవ, భజన కార్యక్రమం తెలిపారు. ఈ కార్యక్రమంలో వరప్రదాత షిర్డి సాయి మందిర్ కమిటి చైర్మన్ డాక్టర్ వేములపల్లి వెంకటేశ్వరరావు, సెక్రటరీ అర్వపల్లి నిరంజన్, కోశాధికారి కురువెల్లి వెంకట జగన్మోహన్‌రావు, పొట్టి ప్రసాద్, కాకరపర్తిసూరి, భజన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 51వ డివిజన్‌లో డ్రైడే ఫైడే ప్రారంభం

- విషజర్వాలపై స్థానికులకు అవగాహన

- కార్పొరేటర్ రమా వీరభద్రం


**కార్పొరేషన్, జులై 12, ప్రభాతవార్త:**




మాన్‌సూన్ సీజన్ ప్రారంభం అయి విష జ్వరాలు ప్రభలుతున్న కారణంగా స్థానిక 51వ డివిజన్‌లో నిర్వహించిన డ్రైడే ఫ్రైడే శుక్రవారం నిర్వహించారు. ఈ డ్రైడే కార్యక్రమంలో కార్పొరేటర్ రమా వీరభద్రం వాడ వాడల ప్రతి ఇంటికి తిరిగి పరిసరాల పరిశుభ్రత మీద స్థానికులకు అవగాహన కల్పిస్తూ విషజ్వరాల బారినపడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత మన అందరి మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఆశ వర్కర్లు, అర్పీలు స్థానికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్తంబాద్రి హాస్పిటల్‌లో బ్రెయిన్ ట్యూమర్ ఆపరేషన్ సక్సెస్

**ఖమ్మం, జులై 12, ప్రభాతవార్త:**



ఖమ్మం నగరంలోని స్తంబాద్రి హాస్పిటల్‌లో వైద్యులు శ్రమించి బ్రెయిన్ ట్యూమర్ ఆపరేషన్‌ను శుక్రవారం సక్సెస్ చేశారు. వరంగల్‌కు జిల్లాకు చెందిన 85ఏండ లక్ష్మీ అనే మహిళ ఫిట్స్‌తో కిందపడి మతిస్థిమితం కోల్పోయి ప్రాణపాయ స్థితిలో ఉండగా ఆమెను ఖమ్మంలోని స్తంబాద్రి హాస్పిటల్‌లకు బందువులు తరలించారు. పెషెంట్‌ను పరీక్షించిన న్యూరో సర్జన్ వైద్యులు డా.గట్టినేని సురేష్ పెషెంట్ కండిషన్‌ను పరిశీలించి ఆమెకు అవసరమైన అన్నిరకాల టెస్టులను, చేయించి పరిశీలించారు. మెదడులో కణితిని పెద్ద సైజులో కలిగి ఉన్నట్లు గుర్తించారు. దీనిని తొలగించేందుకు ఆపరేషన్‌కు అవసరమైన ఏర్పాట్లు చేసి తన వైద్య సిబ్బ ందితో కలిసి విజయవంతంగా బ్రెయిన్‌టూమర్ ఆపరేషన్‌ను సక్సెస్‌పుల్ చేశారు. ఇటువంటి హైరిస్క్ కల్గి ఎక్కువ ఖర్చుతో ఉన్న పెషెంట్‌కు అతి తక్కువ ఖర్చుతో ఖమ్మంలోని స్తంబాద్రి హాస్పిటల్‌లో న్యూరోసర్జన్ డా.గట్టినేని సురేష్ మానవత దృక్పదంతో అతి తక్కువ ఖర్చుతో ఆపరేషన్‌ను విజయవంతంగా ముగించారు. ప్రస్తుతం పెషెంట్ పరిస్థితి నిలకడగా ఉందని మరో రెండు రోజుల్లో డిశ్చార్జ్ చేయనున్నట్లు తెలిపారు.

## నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం నేత్రపర్వంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



## యలమద్ది హాస్పిటల్‌ను ప్రారంభించిన తమ్మినేని వీరభద్రం

**ఖమ్మం, జులై 12, ప్రభాతవార్త:**

ఖమ్మంనగరంలోని బోనకల్ రోడ్డు ఆదిత్య థియేటర్ సమీపంలో నూతనంగా నిర్మించిన యలమద్ది హాస్పిటల్స్‌ను సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం శుక్రవారం ప్రారంభించారు. అత్యధిక వసతులు కల్గిన ఈ హాస్పటల్‌లో న్యూరాలజీ ఫిజిషియన్, న్యూరోసర్జన్, జనరల్ మెడిసిన్, ఆర్థోఫెడిక్, జాయింట్ రిప్లేస్‌మెంట్ సర్జరి, రెడియాలజీ, ట్రామా, క్రిటికల్ కేర్ వంటి సౌకర్యాలతో ఏర్పాటు చేసిన హాస్పిటల్‌ను తమ్మినేని వీరభద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నా దృక్పదంతో అత్యంత తక్కువ ఖర్చులో వైద్యసేవలను అందించేందుకు ముందుకు వచ్చిన యలమద్ది హాస్పిటల్స్ నిర్వహకులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్.శరత్ చంద్ర, డా.ఎస్‌కె.ఖాజాఫరీదుద్దీన్, డా.టి.వినోద్, హాస్పిటల్ నిర్వహకులు యలమద్ది సురేష్, సిహెచ్.సత్యనారాయణ, సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పలు డివిజన్లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్



**కార్పొరేషన్, జులై 12, ప్రభాతవార్త:**
నగరంలో శానిటేషన్ విజిట్‌లో భాగంగా 28,48,13 డివిజన్లో మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అసిస్టెంట్ కమిషనర్ సంపత్‌కుమార్‌తో కలిసి శుక్రవారం పర్యటించడం జరిగింది. పలు డివిజన్‌లోని వర్కర్స్‌తో మాట్లాడి ఏ టైంకి వస్తారు రోజువారి పనులు ఏమేం చేస్తారు అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఎస్సైతో మాట్లాడుతూ మీ డివిజన్‌లో ఏ రోజు ఎక్కడ పనిచేస్తారు. ఒక డివిజన్ మొత్తం కాలువలు తీయడానికి ఎన్ని రోజులు టైం పడుతుంది, అనేది అడిగి తెలుసుకోవడం జరిగింది. అంతే ఆ డివిజన్‌లో నీరు పోకుండా స్టక్ అయినటువంటి ప్రదేశంలో కల్వర్ట్ నిర్మించవలసిందిగా ఏఈ, ఈఈని ఆదేశించడం జరిగింది. ఓపెన్‌ప్లాట్స్‌లో చెత్త క్లీన్ చేయకుండా ఉన్నందున వారికి నోటీసులు ఇచ్చి అది శుభ్రపరిచేలా చర్యలు చేపట్టమని చెప్పడం జరిగింది. వారు చేయని యెడల మున్సిపల్ తరపున శుభ్రం చేసి ఆ రసుమును ప్లాట్ ఓనర్స్ నుంచి తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. రెండో డివిజన్‌లో కొత్తగా నిర్మించినటువంటి సిసి రోడ్లను పరిశీలించడం జరిగింది. ఈ రోడ్లు వేసి ఎన్ని రోజులైతుంది ఎన్ని రోజులు క్యూరింగ్ ఉంచుతారు ఎంత వ్యయంతో రోడ్లు నిర్మించారనేది ఏఈ, డిఈ, ఈఈలని అడిగి తెలుసుకోవడం జరిగింది. 13వ డివిజన్‌లో పర్యటిస్తూఎమొత్తం కాలువల పొడుగు రోడ్ల పొడవు ఎంత అనేది తెలుసుకొని దాని ప్రకారం శానిటేషన్ పనులు నిర్వహించాలని జవాన్‌ని ఎస్ఐని ఆదేశించడం జరిగింది. 60వ డివిజన్‌లో డ్రైనేజి ఎన్ని కిలోమీటర్లు ఉన్నాయి అనేది మొత్తం లిస్టు తయారుచేసుకుని ఆ పొడవును బట్టి ఏ రోజు ఎంత దూరం చేయాలనేది ప్లాన్ చేసుకొని పని చేయవలసిందిగా ఎస్ఐలకి జవాన్లకి ఆదేశాలు ఇవ్వాల్సిందిగా అసిస్టెంట్ కమీషనర్‌కు చెప్పడం జరిగింది. ప్రతి ఒక్క జవాన్ వర్షాకాలం అయినందున ఎక్కువ మంది కాలువలు పుట్టి తీయడానికి కాలువలు శుభ్రపర్చడానికి సిబ్బందిని ఉపయోగించుకోవాలని ఆదేశించడం జరిగింది. వారి డివిజన్‌లో ఏ సమస్య ఉన్న ఆ సమస్యలను అసిస్టెంట్ కమీషనర్ దృష్టికి తీసుకురావాల్సిందిగా ఎస్సైలకి చెప్పడం జరిగింది. అనంతరం రోటరినగర్‌లోని మార్కెట్‌ను సందర్శించి ఈ మార్కెట్‌కు ఎందుకు ఎవరు వీధి వ్యాపారులు అమ్ముకో వడానికి రావటం లేదని ఆరా తీయడం జరిగిం ది. అక్కడ ఏమేం సౌకర్యాలు లేవు, ఎందుకు ఎవరు ఇక్కడ ఉండటం లేదనేది గల కారణాలను మార్కెట్ సంబంధిత అధికారులు తన దృష్టికి తీసుకు రావాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ సంపత్‌కుమార్, ఈఈ కృష్ణలాల్, డిఈ ధరణి, ఏఈ కుమార్, శానిటేషన్, ఎస్ఐలు జవాన్లు పాల్గొనడం జరిగింది.



ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్




## ఘనంగా 4వ తరగతి ఉద్యోగుల ప్రథమ మహాసభ విజయవంతం

### 4వ తరగతి ఉద్యోగులకు ఉచిత క్వార్టర్స్ఇవ్వాలి - బుర్రి వెంకటేశ్వర్లు

**కార్పొరేషన్, జులై 12, ప్రభాతవార్త:**
ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నాలుగో తరగతి ఉద్యోగుల ప్రథమ మహాసభ ఖమ్మం టీఎన్జీవోస్ ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం మున్సిపాలిటి నుండి టిఎన్జీఎస్ ఫంక్షన్ ఉన్న వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం టిఎన్జీవోస్ జిల్లా నాయకులు బుల్లెట్ శ్రీను జెండా ఆవిష్కరణ సభ ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో నగర పాలక సంస్థ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నగర అధ్యక్షులు బుర్రి వెంకటేశ్వర్లు, కార్యదర్శి మల్లెపాక బంగారి సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్గ కాలంగా నగర పాలక సంస్థలో నాలుగోతరగతి ఉద్యోగులుగా ఉన్న అనేక మంది చాలీ చాలనీ జీతాలతో కుటుంబ పోషణ జరుపుకుంటున్నారని ప్రభుత్వాలు పాలకులు మారిన నిబద్ధతతో తమ పారిశుద్య,పనులు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తున్నామని అన్నారు. పాలకులు తమ నాలుగో తరగతి ఉద్యోగాల పట్ల వివక్షత చూపుతున్నారని తక్షణమే వివక్షత మాని, పర్మినెంట్ ఉద్యోగస్తులకు రావాల్సిన న్యాయమైన సమస్యలను పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సుదీర్గకాలంగా నగరపాలక సంస్థలో పనిచేస్తున్న తమకు ఉచితంగా క్వార్టర్స్ మంజూరు చేయాలని, విద్యార్హతను బట్టి ప్రమోషన్స్ ఇవ్వాలని తీర్మానం మహాసభలో రేవతి సెంటర్ నందు గత 50 సంవత్సరాలుగా ఉన్న మున్సిపాలిటీ క్వాటర్స్‌ని పర్మినెంట్ ఉద్యోగులైన వారికి వెంటనే ఇవ్వాలని తీర్మానం చేశారు. అదే విధంగా ప్రతి ఉద్యోగికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ సందర్భంగా తీర్మానం చేయడం జరిగింది. అనంతరం నూతన కమిటిని ఎన్నుకున్నారు.

**నగరపాలక సంస్థ నాలుగో తరగతి ఉద్యోగ సంఘ నూతన కమిటి ఎన్నిక**

నగరలో నగరపాలక సంస్థ నాలుగో తరగతి ఉద్యోగ సంఘ నూతన కమిటి ఎన్నిక నిర్వహించారు. నగర అద్యక్షులుగా బుర్రి వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా మల్లెపాక బంగారి, కోశాధికారిగా కుక్కల చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులుగా బచ్చలకూరి సైదులు, దేవరకొండ రమేష్, మహిళా అధ్యక్షులుగా సిహెచ్ గోపమ్మ, నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గ ప్రసాద్, సూర్యంబాబు, కడియాల వీరస్వామి, పాతకోటి రవికుమార్, గుంతేటి వెంకటేష్, మాధవి, సక్కుబాయి తదితరులు నాయకులు ఎన్నుకున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**రఘునాథపాలెం, జులై 12, ప్రభాతవార్త:**
జిల్లా విద్యుత్‌శాఖ పర్యవేక్షఖ ఇంజనీర్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం 9గంటల నుండి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రఘునాథపాలెం విద్యుత్ ఉపకేంద్రం అసిస్టెంట్ ఇంజనీర్ ఇందిరా తెలిపారు. ఈ ఉప కేంద్ర పరిధిలోని కెసిఆర్‌కాలనీ,కెటిఆర్‌కాలనీ, కోయచలక, రేగులచలక, ప్రగతిఫ్రైడ్, రఘునాథపాలెం పై కాలనీ, దారేడు, శివాయిగూడెం,పువ్వాడ నగర్ ప్రాంతాల్లో, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. ఉపకేంద్రం ఫీడర్ పరిధిలోని వినియోగదారులు మరమ్మత్తులను దృష్టిలో పెట్టుకొని సహకరించాలని కోరారు.



## ఇన్ఫోసిస్ క్యాంపస్ సందర్శన

**ఖమ్మం విద్యావిభాగం, జులై 12, ప్రభాతవార్త:**
ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలకు చెందిన తృతీయ సంవత్సర విద్యార్థినులు టాస్క్ ఆద్వర్యంలో హైద్రాబాద్‌లోని ప్రముఖ బహుళజాతి సంస్థ అయిన ఇన్ఫోసిస్ ఎస్ఈజెడ్ క్యాంపస్‌ను శుక్రవారం సందర్శించారని కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా నవీన్‌బాబు మాట్లాడుతూ 86మంది విద్యార్థినులకు సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్, సిమ్రాన్‌లు పరిశ్రమ, తాజా సాంకేతిక పురోగతిపై విలువైన సమాచారం అందించడంతో పాటు రంగంలో నిపుణులుగా విజయవంతం కావడానికి అవసరమైన నైపుణ్యాలు అర్ధం చేసుకోవడంలో వారికి సుసంపన్నమైన అనుభవాన్ని అందించడం జరిగిందన్నారు. కమ్యూనికేషన్ స్కిల్, థింకింగ్ అవుట్ ఆఫ్ ది బాక్స్, కొత్త టెక్నాలజీలను స్వీకరించడానికి ఆలోచనలను పంచుకోవడం ద్వారా టీమ్‌లలో పనిచేయడానికి సుముఖత తెలిపారని, విద్యార్థులు తమ సందేహాలను ముందుకు తెచ్చేందుకు పరిశ్రమ ఎలా పనిచేస్తుందనే సమాచారాన్ని పొందేందుకు అవకాశం కల్పించారని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.గోపాల్ టాస్క్ మేనేజర్ దినేష్, అధ్యాపక బృందం సంధ్యారాణి, వై.వి.రాణి, శైలజ పాల్గొన్నారు

## ఈర్లపూడి ఉపకేంద్రంలో విద్యుత్ సరఫరా బంద్

**రఘునాథపాలెం, జులై 12, ప్రభాతవార్త:**
రఘునాథపాలెం మండలం ఈర్లపూడి విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తులను దృష్టిలో పెట్టుకొని శనివారం ఉదయం 9గంటల నుండి 12గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని మంచుకొండ ఏఈ, పి.సతీష్ తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని ఈర్లపూడి, రాంక్యాతండా, లచ్చిరాం తండా, దొనబండ తాటాకులు తండా, వినియోగదారులు ఈ అసౌకర్యానికి సహకరించాలని కోరారు.

## మున్సిపల్ కార్మికులకు పర్మినెంట్ ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

### - ఐఎఫ్‌టియు వినతి

**కార్పొరేషన్, జులై 12, ప్రభాతవార్త:**
నగరంలో పట్టణాన్ని పరిశుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున్న మున్సిపల్ కార్మికులకు రోగాలు వస్తే ఖమ్మం మయూరి హాస్పిటల్‌లో ఈఎస్ఐ ఏర్పాటు చేశారు. కానీ కార్మికులు రోగాలతో అక్కడికి వెళ్తే మందులు ఇచ్చే పరిస్థితి లేదని, టెస్టులన్ని బయటకి రాస్తున్నారని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.రామయ్య శుక్రవారం ఆరోపించారు. ఈ రోజు మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్‌కి ఈఎస్ఐ హాస్పిటల్, అదే విధంగా కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వాలని, పెరిగిన జనాభా అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని, డైలీ వేజ్ కార్మిక వ్యవస్థను రద్దు చేయాలని తదితర డిమాండ్ల మీద అసిస్టెంట్ కమీషనర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జి.రామయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వకుండా కార్మికుల జీతాలు నుండే పరికరాలు తీసుకోవాలని అధికారులు చెప్పటం విడ్డూరంగా ఉందని వారన్నారు. ఒకవైపు చాలీచాలని జీతాలతో పనిచేస్తూ పట్టణాలు పరిశుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున్న కార్మికులకు మున్సిపల్ అధికారులు రక్షణ పరికరాలు ఇవ్వకుండా వారితో పనిచేస్తున్నారని వారు ఆరోపించారు. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ చలికి వణుకుతూ దుమ్ము దూళితో పనిచేస్తున్న కార్మికులకు కనీస జీతం 26వేలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా పట్టణంలో పెరుగుతున్న జనాభా కనుగుణంగా డివిజన్లలో కార్మికుల సంఖ్య పెంచాలని వారు అధికారులను కోరారు. ఇప్పటికే



సరిపోను కార్మికులు లేక పనిభారంతో సతమతమవుతున్న కార్మికులకు జ్వరం వస్తే సెలవులు ఇచ్చే నాధుడే కూడా లేకుండా పోయారని వారు విమర్శించారు. మున్సిపాలిటీలో కార్మికులకు కనీన సౌకర్యాలు కల్పించడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారని వారు ఆరోపించారు. ఈఎస్ఐ కార్డులు ఉన్న పెద్ద జబ్బులు వస్తే ఈఎస్ఐ హాస్పిటల్లో చూడకుండా బయటి హాస్పిటల్‌కి పంపిస్తున్నారని వారు అన్నారు. వందలాది మంది కాంట్రాక్ట్ కార్మికులు ఈఎస్ఐ కార్డు వుండి కూడా సరైన హాస్పిటల్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలపై నియోజక మంత్రి వెంటనే జోక్యం చేసుకొని పర్మినెంట్, ఈఎస్ఐ హాస్పిటల్‌లోని ఖమ్మంలో ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. డైలీ వేజ్ వ్యవస్థ పేరిట 200 మంది కార్మికులను కాంట్రాక్టర్ల కింద పనిచేయించుకుంటున్న కార్మికులకు మున్సిపల్ అధికారులు కాంట్రాక్ట్ కార్మికులకు ఇస్తున్న వేతనాన్ని పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నగర అధ్యక్షులు ఎం.లక్ష్మినారాయణ, నగర కార్యదర్శి కె.శ్రీనివాస్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు దున్న గురవయ్య, కిన్నెర నారాయణ, వీరబాబు, యాదక్క,శ్రీనివాసరావు, రవి, మహేష్, జానీ,పార్దు తదితరులు పాల్గొన్నారు.




# కోల్‌బ్లాకుల వేలాన్ని రద్దుచేయాలి

- అన్నియూనియన్లు, రాజకీయపార్టీలు కలిసిరావాలి
- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కె.రాజ్‌కుమార్
- మణుగూరు ఏరియా జీఎం ఆఫీసు వద్ద ఏఐటీయూసీ ధర్నా

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 12 :*

కేంద్రప్రభుత్వం కోల్‌బ్లాకుల వేలాన్ని రద్దుచేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కె.రాజ్‌కుమార్ అన్నారు. వారు శుక్రవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా



కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రప్రభుత్వం వేలానికి పెట్టిన శ్రావణ్‌పల్లి కోల్‌బ్లాకును సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. సత్తుపల్లి, కోయగూడెం బ్లాకులను కూడా సింగరేణికే కేటాయించాలన్నారు. ఈ నెల 6నుంచి 12వరకు అన్ని జీఎం ఆఫీసుల ముందు రిలే నిరాహారదీక్షలు నిర్వహించి ధర్నా కార్యక్రమాలు చేపట్టామన్నారు. కోల్‌బ్లాకుల వేలం ఆపేవరకు పోరాటం నిర్వహిస్తామని అన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన ఎంఎండీఆర్ చట్టం వలన సింగరేణి బొగ్గు బ్లాకులు వేలానికి వచ్చాయన్నారు. సింగరేణిని రక్షించుకునేందుకు రాజకీయ పునరేకీకరణ అవసరమని అన్నారు. అన్నిరాజకీయపార్టీలు, యూనియన్లు పోరాటానికి కలిసిరావాలన్నారు. సింగరేణికి కొత్త బొగ్గు బ్లాకులు రాకపోతే సంస్థ మనుగడ ప్రశ్నార్థకమవుతుందని, కోల్‌బెల్ట్ ప్రాంత అభివృద్ధి నిలిచిపోతుందన్నారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని బొగ్గు బ్లాకుల వేలం రద్దుచేయాలని అన్నారు. అనంతరం ఏరియా జీఎం దుర్గం రామచందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వై.రాంగోపాల్, రామనర్సయ్య, మేకల ఈశ్వర్, గంగాధర్, ఆవుల నాగరాజు, సురేందర్, ప్రసాద్, మల్లిఖార్జున్, దుర్గ్యాల సుధాకర్, మున్నా లక్ష్మికుమారి, జీవీ, జంగం మోహన్‌రావు, సీతారాములు, రాములు, శ్రీనివాసరావు, సాయిప్రకాష్‌చారి, రవికుమార్, శివపాపారావు, కృష్ణ, ఇమాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులు

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 12 :*



మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు నలుగురు జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సయ్యద్ యూసఫ్ శుక్రవారం తెలిపారు. 2023-24 సంవత్సరం జరిగిన ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం పరీక్షల్లో అత్యున్నత ఫలితాలు సాధించిన ఎ.యశోమాధురి(ఎంపీసీ) 977మార్కులు, కె.తేజస్వీ(ఎంపీసీ) 976, కె.రవికుమార్(ఎంపీసీ) 971, కె.దివ్య(సీఈసీ) 945 మార్కులు సాధించి మెరిట్ స్కారలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయిలో అత్యున్నత మార్కులు సాధించి మెరిట్‌స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే పాయం


*మణుగూరు, ప్రభాతవార్త, జులై 12 :*



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కలిశారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి, అశ్వారావుపేట, వైరా ఎమ్మెల్యేలు జారె ఆదినారాయణ, రాందాసునాయక్, నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## టీజీ ఎంపీసీ చైర్మన్ పొదెంను సన్మానించిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 12 :*



తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా పొదెం వీరయ్య శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టడంతో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆయనను హైదరాబాద్‌లో శుక్రవారం కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు హెల్త్‌క్యార్డులు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 12 :*



మణుగూరు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్టులో న్యాయవాదులకు శుక్రవారం మెజిస్ట్రేట్ సూరిరెడ్డి చేతులమీదుగా హెల్త్‌కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## వంతెన పనుల పరిశీలన

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కరకగూడెం మండలం కరకగూడెం చిరమళ్ల మద్యగల పెద్దవాగు వద్ద గత సంవత్సరం వర్షాల కారణంగా వంతెనకు రెండువైపుల రోడ్డ తెగిపోయిన విషయం తెలిసిందే.స్వయాన జిల్లా కలెక్టర్ వంతెనను



పరిశీలించి పరిస్థితులు పునరావృత్తం కాకూడదని అధికారులు ఆదేశించారు. ఎట్టికేలకు పద్దవాగు వద్ద మరమ్మత్తు పనులను ప్రారంభించగా.శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనింగ్ శాఖ డీఈ దినేష్,ఇరిగేషన్ డీఈ రమేష్,ఏఈ సక్రు,మండల ఇంచార్జ్ ఎంపీడీవో కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పనులు త్వరగా పూర్తిచేయాలని,వానలు వచ్చినా ప్రజలకు ఇబ్బందుల రాకుండా చర్యలు చేపట్టాలని స్థానిక అధికారులకు,కాంట్రాక్టర్‌కు పలు సలహాలు సూచనలు ఇచ్చారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 12 :*

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామం రేగులగండిలో పరిసరాల పరిశుభ్రతపై వైద్యసిబ్బంది అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, నీటి కంటైనర్లను ఎంప్పటికప్పుడు శుభ్రంచేసుకోవాలని సూచించారు. అనంతరం దోమలమందు స్ప్రే కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్త్ అసిస్టెంట్ రాంప్రసాద్, రమేష్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విధేయులకే కాంగ్రెస్ పార్టీ పట్టం

*అశ్వాపురం,జులై12,ప్రభాతవార్త.*



విధేయులకే కాంగ్రెస్ పార్టీ పట్టం కట్టినట్లు పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య పేర్కొన్నారు.ఇటీవల రాష్ట్రప్రభుత్వం నియమించిన కార్పోరేషన్ల చైర్మన్ పదవులలో భాగంగా శుక్రవారం భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య హైదరాబాద్‌లోని బొటానికల్ గార్డెన్స్‌లో రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఒరుగంటి మాట్లాడుతూ రాష్ట్రంలోనే పొదెం వీరయ్యకు కాంగ్రెస్ పార్టీలో ప్రత్యేక గుర్తింపు వుందని,పొదెంకు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు అటవీ శాఖ మంత్రి కొండా సురేఖకు మండల కాంగ్రెస్ శ్రేణుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి మచ్చా నర్సింహారావు పద్దం నర్సింహారావు మానాది సైదులు వెంకటేశ్వర్లు చెంచల రాము వినయ్ పాల్గొన్నారు.

## కబడ్డి క్రీడాకారుడు వర్సా నాగేశ్వరరావు ఇకలేరు

*అశ్వాపురం,జులై12,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని గోందిగూడెంకు చెందిన కబడ్డి క్రీడాకారుడు వర్సా నాగేశ్వరరావు(61)అనారోగ్యంతో గురువారం రాత్రి స్వగృహంలో మృతిచెందారు.గురువారం సాయంత్రం వరకు అందరితో కలిసి సరదాగా గడిపిన ఆయన మధ్యరాత్రి శ్వాస తీసుకునేందుకు ఇబ్బంది పడుతున్న ఆయనను గమనించిన కుటుంబసభ్యులు హాస్పిటల్ తీకుకెళ్ళేందుకు ప్రయత్నిస్తుండగా మృతిచెందాడు.1980-90దశకంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రస్థాయి కబడ్డి పోటీలలో పాల్గొన్నాడు.భద్రాచలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో పట్టు పరిశ్రమ శాఖలో సూపర్‌వైజర్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు.ఐటీడీఏలో ఉద్యోగం చేసే సమయంలో సంస్థ తరపున కబడ్డి టీమ్ కెప్టెన్‌గా వ్యవహరించి ఏడుసార్లు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని మూడుసార్లు కప్‌ను అందించారు.ఆంద్రప్రదేశ్‌లోనే కాక న్యూఢిల్లీ రాజస్తాన్‌లో జరిగిన పోటీల్లో పాల్గొన్నాడు.ఎంపీపీ ముత్తినేని సుజాత మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్ గొల్లగూడెం మాజీ సర్పంచ్‌లు పొడియం అనిల్‌కుమార్ సుజాత గొందిగూడెం మాజీ సర్పంచ్ పాయం భద్రమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

# ఏజెన్సీలో విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు

-ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలలో

## రోజుకు 400కుపై ఓపి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు ఏజెన్సీలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి..గడిచిన వారం రోజుల నుంచి ప్రభుత్వ వైద్యశాలకు రోజుకు 400కు పైగా రోగులు సీజనల్ వ్యాధుల బారిన పడి వైద్యం కోసం ఆశ్రయిస్తున్నారు. ఆరంభంలోనే జ్వరం, జలుబు, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూల బారిన పడుతున్నారంటే రానున్న రోజుల్లో వీటి ప్రభావం మరింత ప్రబలే అవకాశం లేకపోలేదు. మారుతున్న వాతావరణంతో గత కొద్దిరోజులుగా ప్రజలు అల్లాడిపోతున్నారనే చెప్పొచ్చు. మరోవైపు వర్షాలతో దోమల ప్రభావం విపరీతంగా పెరిగిపోడంతో ప్రజలు రోగాలతో సావాసం చేయాల్సిన పరిస్థితి నెలకొంటుందనే చెప్పొచ్చు. ఇల్లెందుతో పాటు ఇల్లెందు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రతి రోజు ప్రభుత్వ వైద్యశాలకు 400కు పైగా రోగులు వైద్యం కోసం వస్తున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. వచ్చిన రోగులకు సంబందించిన వైద్యశాలలో కనీసం వైద్యులు నాడిపట్టి చూసే పరిస్థితిలేక పోవడం గమనార్హం.




అంతే కాదు రోగి జ్వరం అనగానే చకాచకా మందులు రాయడం పంపించివేయడం చెప్పుకోదగ్గ విషయం. ప్రభుత్వ వైద్యశాలలో రోగులను కనీసం గదుల్లోకి సైతం రానివ్వకుండా బయట నుంచి బయటకే పంపించే దుస్థితి నెలకొంది. వాస్తవానికి స్కెతప్ అనేది వైద్యులకు మెడలో అలంకార ప్రాయంగా మారిందనేది రోగుల పట్ల వారు వ్యవహరిస్తున్న తీరుకు నిదర్శనంగా మారిందనే చెప్పొచ్చు. జబ్బుపడి వచ్చిన వారికి భరోసా కల్పించే మాటలు సైతం వైద్యులు సూచించకపోవడం ఇటీవల ఆనవాయితీగా మారింది. వచ్చాదా మందులు ఇచ్చామా పంపించామా అన్న చందంగా వైద్యుల తీరు మారుతుండటం శోచనయం. ఏది ఏమైనా రోగుల పట్ల వైద్యుల తీరు మారాలని కనీసం



నాడి పనితీరు వంటి చిన్న విషయాలను గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రబలుతున్న విషజ్వరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన విధివిధానాలను ఏజెన్సీ ప్రజలకు ఇప్పటికైనా వివరిస్తే భవిష్యత్తులో గిరిజనులు గిరిజన ప్రాంతాలు సీజనల్ వ్యాధుల బారి నుంచి కాస్తైనా ఉపశమనం పొందుతారనే విషయాన్ని గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గురువారం సాయంత్రం ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించారు. వైద్యశాలలో వైద్యం అందుతున్న తీరును స్వయంగా రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలోని వార్డులను కలియతిరిగి సదుపాయాలను సైతం పరిశీలించి వైద్యులతో మాట్లాడారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## గృహజ్యోతి పథకంను సద్వినియోగం చేసుకోండి: ఛైర్మెన్

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకంలో బంగంగా 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్న తరుణంలో అర్హులైన వారు అనర్హులుగా పథకాన్ని పొందలేక పోతున్న వారికి ప్రభుత్వం మరో అవకాశాన్ని కల్పించిందని మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరుగ్యారెంటీలలో బాగంగా ప్రజా పాలనలో గృహజ్యోతి పథకానికి అర్హులైనప్పటికీ అనర్హులుగా పేర్కొనబడిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఎడిట్ ఆప్షన్‌ను(సరిచేసుకునే) అవకాశాన్ని కల్పించిందని తెలిపారు. అర్హులైన వారందరూ సరైన ధృవపత్రాలను మున్సిపల్ కార్యాలయంలో అందజేసి పథకానికి అర్హులుకాగలరని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతే కాకుండా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోనివారు సైతం ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

## చెరువుకట్ట సుందరీకరణే ప్రధాన లక్ష్యం



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందులపాడు చెరువుకట్ట సుందరీకరణే ప్రధాన లక్ష్యమని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం చెరువుకట్ట పరిసర ప్రాంతాల్లో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించే ప్రక్రియను మొదలుపెట్టారు. అందులో బాగంగా జేసీబీలతో మొక్కలను తొలగిస్తున్న పనులను ఛైర్మెన్‌తోపాటు కమిషనర్ యాదగిరి పర్యవేక్షించి మాట్లాడారు. ఇల్లెందు పట్టణ ప్రజలకు చెరువుకట్ట ప్రాంతాన్ని సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. అందులో బాగంగానే ఈ ప్రాంతాన్ని పరిశుభ్రంగా చేస్తున్నామని త్వరలోనే ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు.

## స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్‌షిప్‌లపై వెంటనే స్పందించి నిధులను విడుదల చేయాలని పీడీఎస్‌యూ ఇల్లెందు పట్టణ అధ్యక్షుడు బి.సాయి డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాలుగా విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్ మెంట్‌ను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఫీజు రియంబర్స్ మెంట్ రాక చాలా మంది విద్యార్థుల సర్టిఫికేట్స్ ప్రయివేట్ కళాశాలల్లోనే ఉండిపోయాయని ఫలితంగా విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. విద్యాసంస్థల యాజమాన్యాలు సైతం కళాశాలలను నడపలేక మూసివేస్తున్నారని భవనాలను అద్దెకు ఇచ్చుకునే పరిస్థితికి వచ్చారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ స్కాలర్‌షిప్‌లపై దృష్టిసారించకపోవడం బాధాకరమని వెంటనే స్పందించి విద్యార్థుల బకాయి స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని విద్యార్థుల చదువులకు బంగారు బాటలు వేయాలని కోరారు.

## దుగ్గి కృష్ణను పరామర్శించిన మేకల మల్లిబాబు యాదవ్



కామేపల్లి, జూలై 12 ప్రభాతవార్త:

ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో అనారోగ్యానికి గురై స్టంట్ వేయించుకొని చికిత్స చేయించుకున్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గి కృష్ణను వారి స్వగృహంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ శుక్రవారం పరామర్శించారు.పాలకుల వ్యతిరేక విధానానికి ఆదివాసీ గిరిజనుల హక్కుల కొరకు ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న దుగ్గి కృష్ణ త్వరగా కోలుకోవాలని మల్లిబాబు యాదవ్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.వారికి మనోధైర్యం కల్పించారు.అనంతరం కామేపల్లి పంచాయితీ పరిధిలోని కొత్తతండాలో మాజీ సర్పంచ్ అజ్మీర అర్జున్ మాతృమూర్తి, అజ్మీర ద్వాళి అనారోగ్యంతో మరణించారు.ఆమెచిత్రపటానికి పులమాల వేసి మల్లిబాబు యాదవ్ ఘనంగా నివాళులర్పించారు.వారి ఆత్మకు శాంతి చూకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు నాయక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాడిబండ్ల ప్రసాద్, మేకల మహేష్‌బాబు,అజ్మీరా రాందాస్, కొర్ర రాములు, నల్లమోతు వెంకటనర్సయ్య, భూక్యా సుమన్, భూక్యా సీతారాములు, అజ్మీరా కృష్ణ, అజ్మీరా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోస్ట్ మెట్రిక్ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలి

కామేపల్లి జూలై 12 ప్రభాతవార్త:

కామేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుబంధంగా ఇంటిగ్రేటెడ్ బాలికల ఫోస్ట్ మెట్రిక్ హాస్టల్‌ను ప్రభుత్వం తక్షణమే ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యు ఆధ్వర్యంలో కళాశాల నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ, ధర్నా శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ సీహెచ్ సుధాకర్‌కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీడీఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి జి.మస్తాన్ మాట్లాడుతూ...కామేపల్లి మండల కేంద్రంలో బాలికలకు హాస్టల్ లేనందున 10వ తరగతి పాస్ అయిన విద్యార్థినీలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వ కళాశాల ఉన్నప్పటికి గత 10 సంవత్సరాలుగా విద్యార్థుల హాజరు శాతం తగ్గుతూ వస్తున్నదని, హాస్టల్ లేకపోవడమే ప్రధాన కారణమన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించినట్లుగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా "నిమ్మకు నిరేత్తినట్లు" వ్యవహరిస్తుందని అన్నారు.ప్రజా పాలన అని చెప్పుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యను పరిష్కరించకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తుందని, కామేపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు చదువుకుంటుంటే ఆ కళాశాలకు అనుబంధ హాస్టల్ లేక బాలికలు ఇబ్బందులకు గురవుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం హేయమైన చర్య అన్నారు.తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి కామేపల్లి మండల కేంద్రంలో జూనియర్ కళాశాలకు అనుబంధ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.కళాశాల పక్కనే బిల్డింగ్ ఉందనిఆ బిల్డింగ్ ఖాళీగా ఉంటున్నా.... కూడా అధికారులు " కళ్లకు కట్టుకున్నట్లు"గా వ్యవహరిస్తున్నారు.తక్షణమే కామేపల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుబంధ హాస్టల్ని ఏర్పాటు చేయాలని ,విద్యార్థులకు న్యాయం చేయాలని, ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యార్థులకు ఉచితంగా బస్‌పాసులు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీ రియంబర్స్ మెంట్‌లను తక్షణమే విడుదల చేయాలని అన్నారు.ప్రభుత్వ విద్యా రంగంలో ఉన్న సమస్యలను తక్షణమే స్థానిక ఎమ్మెల్యే స్పందించాలని వారు కోరారు.సమస్యలు పరిష్కరించని యెడల పీడీఎస్‌యు ఉద్యమాలను ఉదృతం చేస్తామన్నారు.

## ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా విధివిధానాలను రూపొందించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు హరీశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడిన నాయకులు గుర్తించిన సమస్యలపై వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రేషనలైజేషన్ పేరుతో అనేక ప్రభుత్వ పాఠశాలలను మూసివేసిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన పారిశుద్ధ్య వ్యవస్థ లేకపోవడం వల్ల చెత్తాచెదారం పెరిగి దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయని ఫలితంగా విద్యార్థులు రోగాలబారిన పడే అవకాశం ఉందన్నారు. మున్సిపాలిటి కార్మికులతో పారిశుద్ధ్య పనులను చేపించి పాఠశాల ఆవరణలను పరిశుభ్రంగా చేయాలని సూచించారు. అంతే కాకుండా విద్యార్థులకు అందించే ఆహార విషయంలో నాణ్యత పాటించాలని విజ్ఞప్తి చేశారు. పురాతన భవనాలను తొలగించి నూతన భవనాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విద్యావిధానంలో మార్పులు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, చౌరుప్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దోమతెరలను వినియోగించుకోవాలి
### -సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
### -నర్సాపురం వైద్యాధికారి డా.సుభాష్



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ దోమ తెరలను వినియోగించుకోవాలని నర్సాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.సుభాష్ ప్రజలకు తెలిపారు. నర్సాపురం పీహెచ్‌సీ పరిధిలో ఉన్న మహదేవపురం, వైట్‌నాగారం, కొత్తమారేడుబాక, రామారావుపేట నిమ్మలగూడెం తదితర గ్రామాల్లో ఇంటింటికి ఫివర్ సర్వే శుక్రవారం వైద్యఆరోగ్య సిబ్బంది చేపట్టారు. ఈ సందర్భంగా డా.సుభాష్ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ... ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జ్వరాలు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, జ్వరాల భారిన పడితే వైద్యఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని లేదా పీహెచ్‌సీకు రావాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా



వైద్యఆరోగ్య సిబ్బంది బృందాలుగా ఏర్పడి ఇంటింటి సర్వే నిర్వహించారు. దోమల లార్వా నిర్మూలనకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశాలు, పాల్గొన్నారు.

## నూతన అనుబంధ సంఘాలు నియమించుకోవాలి



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
ఎమ్మార్పీఎస్ పోరాటం ఫలించే విధంగా వర్గీకరణకు అడుగులు పడుతున్న వేళ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నూతన గ్రామ, మండల కమిటీలు నిర్మించుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు, ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. దుమ్ముగూడెం మండలం గంగోలు గ్రామం వద్ద ఆ సంఘ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... మాదిగ ఉప కులాల చిరకాల ఆకాంక్ష లక్ష్యమైన ఎస్సీల ఎబీసీడీ వర్గీకరణ అతిత్వరలో జరగనున్న సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని నూతన గ్రామ, మండల కమిటీలు నియమించుకోవాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల తిరుపతి, కొప్పుల మల్లూరు, మేకల లత, కొచ్చర్ల కుమారి, కనుకు ముత్తయ్య, లక్ష్మణ్, కొప్పుల నాగమణి, పాల్గొన్నారు.

## అందనిద్రాక్షగా డబుల్ బెడ్రూం ఇండ్లు

*పాలకుర్తి, జూలై 12 ప్రభాతవార్త :*
పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలోని అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేయకపోవడంతో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మాచర్ల సారయ్య ఆధ్వర్యంలో ధర్నా చేశారు. నిరుపేద ప్రజలను గత ప్రభుత్వం మోసం చేసిందని, అర్హులైన నిరుపేదలకు అందని ద్రాక్షగానే మిగిలిపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరునెలలైనా నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేయకపోవడంతో ప్రజలు ఆగ్రహంతో ఇండ్లలోకి చొరబడ్డారని వారు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు ఎమ్మార్వో పి.శ్రీనివాస్, ఎస్ఐ సాయిప్రసన్న అక్కడికి వచ్చి 15రోజులలో అర్హులైన వారికి పంపిణీచేస్తామని హామీ ఇవ్వడంతో ప్రజలు డబుల్ బెడ్రూం ఇండ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారు.

## కనకదుర్గ ఆలయంలో ఆషాడ మాస ప్రత్యేక పూజలు
### శాకాంబరి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

*అశ్వారావుపేట రూరల్, జూలై 12 ప్రభాతవార్త*



మండల పరిధిలోని గుర్రాలచెర్వు గ్రామ సమీపంలో స్వయంభుగా వెలసిన శ్రీశ్రీశ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి శుక్రవారం భక్తులు ఆషాడ మాస ప్రత్యేక పూజా కార ్యక్రమాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆలయంలో పలు రకాల కూరగాయలతో అమ్మవారిని అలంకరించగా అమ్మవారు భక్తులకు శాకాంబరి దేవి అలంకరణలో దర్శనమివ్వడం జరిగింది. ఆషాడ శుక్రవారం పురష్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో అనేక మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన రైతు నాయకులు



*అశ్వారావుపేట రూరల్, జూలై 12 ప్రభాతవార్త:*
రాష్ట్రంలో పామాయిల్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రైతు సంఘ నాయకులు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ ఆయిల్ ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్ పామ్ గ్రోవర్స్ సొసైటీ తరపున తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎఐకెఎస్ జాతీయ నాయకులు జూలకంటి రంగారెడ్డి నేతృత్వంలో హైదరాబాద్ సచివాలయంలో సిఎంను కలుసుకున్నారు. ఈ క్రమంలో రైతు నాయకులు మాట్లాడుతూ కేంద్రం క్రూడ్ ఆయిల్ దిగుమతులపై పూర్తిగా పన్ను తొలగించడం వల్ల దేశంలో పండిస్తున్న పామాయిల్‌కు 50శాతం పైగా ధర తగ్గి టన్ను రూ.13వేలకు పడిపోయిందన్నారు. పామాయిల్ రైతులను ఆదుకోవాలంటే కనీసం టను ్నకు రూ.25వేలు మద్దతు ధర దక్కేలా చర్యలు తీసుకోవాలని, పామాయిల్ బోర్డు ఏర్పాటు చేయాలని, అశ్వారావుపేట కేంద్రంగా పామాయిల్ పరిశోధన, బోధనా కేంద్రం ఏర్పాటు చేయాలని, గత ప్రభుత్వం హయాంలో ఆయిల్‌ఫెడ్‌లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తదితర అంశాలను వివరించారు. సిఎంను కలిసిన వారిలో రైతు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, నాయకులు మూడు శోభన్, కొక్కెరపాటి పుల్లయ్య, తుంబూరు మహేశ్వరెడ్డిలు ఉన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం

*కురవి,జూలై12,ప్రభాతవార్త*



ప్రభుత్వ ఉపాద్యాయులకు బదిలీలు సహాజమని కురవి జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల హెచ్.ఎం వహీద్ అన్నారు. పాఠశాలకు చెందిన ఉపాద్యాయులు బదిలీ కాగా వీడ్కోలు సమావేశంతో పాటు నూతనంగా వచ్చిన ఉపాద్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాద్యాయులు ఎక్కడ పనిచేసినా పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు కృషిచేస్తారన్నారు. వృత్తిపట్ల అంకితభావంతో ఉండాలన్నారు. అనంతరం ఉపాద్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




### అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## హామీలు అమలు చేయని కాంగ్రెస్




*దమ్మపేట, జూలై 12 ప్రభాతవార్త:*
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేదని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి రాము పేర్కొన్నారు. శుక్రవారం దమ్మపేటలో పండూరి వీరబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ.2లక్షల రుణమాఫీ రైతులకు చేస్తానని ఇచ్చిన హామీ కాలయాపన చేస్తూ అమలు చేయట్లేదని అన్నారు. వెంటనే రుణమాఫీ చేయాలని, తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలని, పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి నిర్మాణం కోసం రూ.10లక్షలు ఇవ్వాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, సాగుదారులందరికి రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సదరు అంశాలపై ఈనెల 22న మండల కేంద్రాల్లో, 29న జిల్లా కలెక్టరేట్ వద్ద ప్రదర్శన, ధర్నా కార్యక్రమాలు జరుగుతాయని వీటిని జయప్రదం చేయాలన్నారు. అనంతరం ఐఎఫ్‌టియు, పిఓడబ్ల్యూ, పివైఎల్ నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అనిల్‌కుమార్, జుంజునూరి నాగరాజు, గంగాధర నాగమణి, ముక్తేశ్వరి, గోపి, రాజ్‌కుమార్, సంధ్య, రాణి, సత్యవతి, వివేక్, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ మేనేజర్‌కు వర్జీనియా పొగుకు రైతుల వినతి



*అశ్వారావుపేట టౌన్, జూలై 12 ప్రభాతవార్త:*
మండలంలోని పొగాకు రైతులు పలు సమస్యలపై స్థానిక యూనియన్ బ్యాంక్ మేనేజర్‌కు శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్‌లో పొగాకుకు విపరీతమైన డిమాండ్ ఉన్న క్రమంలో మంచి సరాసరి ధర లభించే అవకాశం ఉంది. ఇదే క్రమంలో పొగాకు ఉత్పిత్తి వ్యయం గణనీయంగా పెరుగుతున్నది. కావున రైతుల పొగాకు ఉత్పత్తి వ్యయం దృష్టిలో ఉంచుకొని బ్యారన్ ఒక్కంటికి రూ.9లక్షల రుణ సదుపాయం కల్పించాలని మేనేజర్‌ను రైతులు కోరారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*దమ్మపేట, జూలై 12 ప్రభాతవార్త:*
మండలంలోని గట్టుగూడెం సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. గట్టుగూడెం సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల నేపథ్యంలో ఉదయం 8గంటల నుండి 11 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని కావున విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని కోరారు.

# బాధితులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటాం...



**కారేపల్లి, జూలై 12, ప్రభాతవార్త :** బాధిత రైతులకు న్యాయం జరిగే వరకు తాము అండగా నిలుస్తామని సీపీఐ ఎం నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు న్యూడెమోక్రసీ మాస్ లైన్ నాయకులు గుగులోత్ తేజనాయక్, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు వై ప్రకాష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులతు తలారి చంద్రప్రకాష్ శుక్రవారం పేర్కొన్నారు. కారేపల్లి మండల కేంద్రంలోని వైఎస్ ఎన్ గార్డెన్స్‌లో పాత కమలాపురం మాజీ సర్పంచ్ గుగులోత్ పద్మ, మంగ్యానాయక్‌ల అధ్యక్షతన అఖిలపక్ష నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కమలాపురం గ్రామానికి చెందిన పలువురు భూ బాధితులు సమారు 30సంవత్సరాల క్రితం 147 పర్వే నెంబర్‌లోని భూమిని పట్టాదారు పాస్ పుస్తకంతో సహా అందజేస్తే కొంత మంది తమను భూముల్లో నుంచి వెళ్ళగొట్టి ఆక్రమించుకున్నారని, 11 సంవత్సరాలుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా తమ సమస్యకు పరిష్కారం లభించడం లేదని కమలాపురం గ్రామ పంచాయితీకి చెందిన భూ బాధితులు అఖిలపక్ష నాయకులకు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అఖిలపక్ష నాయకులు సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.... వాస్తవానికి బాధితులకు పట్టాలు ఇచ్చిన వారికి కేటాయించిన భూమిలో వేరే వారు పొజిషన్‌లో ఉన్నారని, ఈ విషయాలను తాము గ్రహించామన్నారు. అందుకే వీరి తరుపున పోరాటం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని బాధితులు నిరుత్సాహ పడవల్సిన అవసరం లేదన్నారు. సమావేశం అనంతరం బాధితులు తహాశీల్దార్ ఎస్ సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. సమావేశం అనంతరం అఖిలపక్ష నాయకులతో కలిసి తహాశీల్దార్ ఎస్ సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సక్రూ నాయక్, రాములు నాయక్, కే నరేంద్ర, ముళ్ళ ఏకాంబరం, బాధితులు సపావట్ రమేష్, నునావత్ వీరు, గుగులోత్ మంగ్యా, భూక్యా లాలు, బాదావత్ భద్రు, బానోత్ బిచ్యా, భూక్య బుచ్చా, మాలోత్ మంగయ్య, బానోత్ మున్ని, వస్రం, బానోత్ నందరాం, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## అడవులతోనే అధిక వర్షాలు



**కారేపలి, జూలై 12, ప్రభాతవార్త :** అడవులు పెరిగితేనే సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని పర్యావరణం పరిరక్షించబడుతుందని రేలకాయపల్లి ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం కాంతారావు శుక్రవారం పేర్కొన్నారు. ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల రేలకాయలపల్లి యందు ఉత్సాహంగా హరితహారం నిర్వహజంచారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే కాంతారావు మాట్లాడుతూ.... మొక్కలు నాటడం వల్ల అటవీ ప్రాంతం పెరగటం వాటి వల్ల విరివిగా వర్షాలు కురుస్తాయని, రోడ్ల కిరువైపులా చెట్లు నాటడం ద్వారా నివాసాలు, పంట పొలాలపై దాడి చేస్తున్న కోతులకు ప్రత్యామ్నాయం చూపడం జరుగుతుందని, దాని వల్ల వాటి నుండి రక్షణ పొందవచ్చుని అన్నారు. అలాగే వాతావరణంలో ప్రాణ వాయువును పెంచడం పర్యావరణ సమతుల్యాన్ని కాపాడటం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్ధి తమ పుట్టినరోజు ఒక మొక్కను నాటాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ బి ఈరన్న, పాఠశాల ఉపాధ్యాయులు డిఎస్ నాగేశ్వరరావు, బి వెంకటేష్, ఏ దేవ్‌సింగ్, మాన్‌సింగ్, ఎం రాంబాబు, బి సక్రాం, జీ వీరన్న, సీహెచ్ వెంకటేశ్వర్లు, డి తార, బి పద్మ, పీఈటీ వీరన్న, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైరా గ్రంధాలయానికి ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు వితరణ




**వైరా,జులై12,ప్రభాతవార్త:** వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎంజెఎఫ్ లయన్ కట్టా శేఖర్‌బాబు, లక్ష్మీరాణిల కుమారుడు కట్టా సాయి హర్షిత్ పుట్టినరోజు సందర్భంగా గాంధీచౌక్ 5వ వార్డులో ఉన్న వైరా గ్రంధాలయానికి రూ.10వేలు విలువ గల ఫ్యాన్‌లు, ట్యూబ్‌లైట్లు శుక్రవారం గ్రంధాలయంలో జరిగిన కార్యక్రమంలో వాటిని అందించారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ గతంలో కూడా గ్రేట్ విజన్ క్లబ్ ద్వారా గ్రంధాలయానికి కావాల్సిన సామాగ్రిన బుక్స్ అందించామని తెలిపారు. ఈకార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, జీఎస్‌టి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు, జోన్ చైర్మన్ వుంద్రు వరలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ గంగవరపుకిన్‌రాయ్, సెక్రటరీ జాలా పుల్లారావు, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ, యనమద్ది శ్రీనివాసరావు, సూర్యదేవర శ్రీధర్, దారెల్లి పవిత్రకఉమారి, జాలా మహాలక్ష్మి, కె.గోపి, కట్టా నర్సింహారావు, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన అంగన్వాడీ టీచర్ల శిక్షణ తరగతులు

**కామేపల్లి, జూలై 12 ప్రభాతవార్త:** అంగన్వాడీ కేంద్రాలలో నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా ప్రీస్కూల్ పాఠ్యాంశాల బోధనపై కామేపల్లి మండలంలోని 39మంది అంగ్గన్వాడీ టీచర్లకు ముచ్చర్ల రైతు వేదికలో 3రోజుల పాటు నిర్వహించిన మొదటి బ్యాచ్ శిక్షణా కార్యక్రమం శుక్రవారం ముగిసింది.ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ నారపరాజు దయామణి ముగింపులో కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.పిల్లల మెదడు అభివృద్ధి ప్రక్రియపైన అవగాహన, పూర్వ బాల్య దశ ప్రాముఖ్యత, పిల్లల సమగ్ర అభివృద్ధిలో పూర్వ ప్రాథమిక విద్య ఆవశ్యకత, తరగతి గది నిర్వహణ, అభ్యసన మూలలుపై అవగాహన కల్పించి చైతన్య పరిచారు.అదే విధంగా పిల్లల అభివృద్ధి పరిశీలన (అసైన్‌మెంట్) జూలై నెలలకు సంబంధించిన సిలబస్ ప్రకృతి సందర్శన ప్రాముఖ్యతను వివరించారు.ప్రియదర్శిని పుస్తకంలో 9 అంశాలను అంగన్వాడీ టీచర్లకు సహాయకారిగా ఉంటూ పాఠ్య ప్రణాళిక ఎందుకు, ఏలా ఉండాలనే విషయాలను తెలియజేయడంతో పాటు వివిధ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి స్పష్టమైన సూచనలు, నిర్వహణ ప్రక్రియపై అవగాహణ చేసుకోవడానికి శిక్షణ ఉపయోగపడుతుందని అన్నారు.పూర్వ ప్రాథమిక విద్యారంగంలో పనిచేస్తున్న వివిధ సంస్థల సహకారంతో పాఠ్యాంశాలు , దానికి అవసరమైన ఇతర మెటీరియల్ ఖరారు చేయడం జరిగిందన్నారు.దుర్గాభాయి దేశ్‌ముఖ్ మహిళా సభ, సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్, ప్రదం, అజీమ్ ప్రేమ్ జి ఫౌండేషన్ పాఠ్యాంశాలను సులభతరంచేయడం జరుగుతుందని తెలిపారు.ఈ ముగింపు శిక్షణ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు వి.లలితమ్మ, బి.వెంకటమ్మ, రమాదేవి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## పంచాయితీ సిబ్బందికి మైనార్టీ నేత చేయూత



**కారేపల్లి, జూలై 12, ప్రభాతవార్త :** గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు సక్రమంగా రావట్లేదని గనించిన మైనార్టీ నేత గౌస్ ఉద్దీన్ శుక్రవారం బియ్యం, నగదును కారేపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద అందజేశారు. సింగరేణి గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య, సిబ్బందికి గత 6నెలలుగా వేతనాలు లేక ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సింగరేణి గ్రామ పంచాయితీ మాజీ వార్డు నెంబర్ టీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ ఆర్థిక సాయం 50కేజీలు బియ్యం, నిత్యావసర సరుకులు ఇచ్చి పారిశుద్ధ్య కార్మికులను ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో లచ్చయ్య, కొమరయ్య, సుత్తానా, యాదగిరి, ఉమా, పద్మ, శ్రీను, తిరపయ్య, అచ్చయ్య, గౌతం పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి ఉత్సవాలు ప్రారంభం

**వైరా,జులై12,ప్రభాతవార్త:** వైరాలోని సాయి మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల21 వరకు మందిరంలో ఉత్సవాలు జరగనుండగా మొదటిరోజున సాయినాథుని సుప్రభాతంతో మొదలై శత చిద్రాభిషేకం పాలాభిషేకం పూజ గోపూజ మాలాధారణ ప్రారంభ అఖండ దీప స్థాపన లక్ష్మీగణపతి హోమం సాయి హోమం సాయి చాలీసా గోవింద నామాలతో కార్యక్రమాలు నిర్వహించారు. రెండో రోజు భక్తులచే ఐశ్వర్యం సిద్ధికొరకు బాబా వారికి ఆవు పెరుగుతూ అభిషేకం నిర్వహించారు. 12వ తేది నుండి ప్రతిరోజు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రంగుపట్ల ప్రసాద్‌శర్మ, తాటికొండ ఆదిత్య, అనంతరామశర్మ, ఆశిష్‌పాండే తెలిపారు. బాబా వారికి ప్రతిరోజు అభిషేకాలు షిరిడిసాయి నక్షత్రం మాలిక ఆవు నెయ్యితో తనతో బాగా అఇషేకం రుద్రాభిషేకాలు దత్త హోమం బాబా వారికి అన్నాభిషేకం గురుపౌర్ణమి నాడు పంచామృత సహిత పండరసాలు వివిధ నదీ జలాలతో స్వామివారికి అభిషేకం బాబా వారి ఉత్సవ విగ్రహానికి భక్తులచే పాలాభిషేకం బాబా వారి లడ్డు వేలం పాట పౌర్ణమి నాడు మహా అన్నదాన నిర్వహిస్తున్నామని తెలిపారు. 22 సోమవారం ఆషాడ బహుళ పాడ్యమి పంచామృతాభిషేకం స్వామి వారికి 108 కలశాలతో అభిషేకం మహా పూర్ణాహుతి శ్రీషిరిడి సాయి మాలధారణ దీక్షలు తీసుకున్న భక్తులు మాల దీక్షా విసర్జన పండితుల ఆశీర్వచనం తీర్థప్రసాదాలు ఉంటాయని తెలిఆపరు. సాయి మణికంఠ భక్త బృందం శ్రీరామ భజన మండలి వారిచే సాయిబాబా వారి ఏకనామ పారాయణం ప్రతి గురువారం భజన కార్యక్రమం, నూకల అన్నపూర్ణ ఆధ్వర్యంలో శ్రీసాయి వాసవి మహిళా భజన బృందం వారిచే విష్ణు సహస్రనామ పారాయణం ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. భక్తిశ్రద్ధలతో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మందిర కమిటీ కోశాధికారి లగడపాటి బోసు, నల్లమోతు వెంకటేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, మిద్దె సుబ్బారావు, తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడినడ, ఐదో వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత పాల్గొన్నారు. ఆయల కమిటీ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన వేడుకలు ప్రారంభమయ్యాయి.





## పాఠశాలకు ఇనుప బీరువా వితరణ



**కారేపల్లి, జూలై 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన చెరుకూరి నర్సింహారావు, ధనలక్ష్మి జ్ఞాపకార్థం కుమారుడు చెరుకూరి వేణుమాధవ్ సహకారంతో స్దానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఇనుప బీరువాలను శ/క్రవారం వితరణగా అందజేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీరువాలను గ్రామస్తులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... చెరుకూరి నర్సింహారావ, ధనలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు గ్రామంలో అనేక కార్యక్రమాలను చేపట్టారని, దీనిలో భాగంగానే కారేపల్లి క్రాస్ రోడ్డులోఒ ఇటీవల రూ. 3లక్షల వ్యయంతో బస్సు షెల్టర్ నిర్మించి ప్రయాణీకులకు అందుబాటులో ఉంచారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మేదరమెట్ల ప్రేమ్‌చందు, తాత వెంకటేశ్వర్లు, తాతా రవికుమార్, పాఠశాల ప్రదానోపాధ్యాయులు పద్మ, పాఠశాల ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## మీ నిర్లక్ష్యం వలన ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందా..? మన ఊరు - మన బడి ఈఓపై ఎంపిడిఓ ఆగ్రహం



*తల్లాడ, జులై 12, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లలకు మంచి వాతావరణం అందించడం ద్వారా కనీస సౌకర్యాలు కల్పించడం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే ఇప్పటి వరకు బిల్లులు చెల్లించకపోవడం వలన ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదని, మీరు ఇలాగే నిర్లక్ష్యం చేస్తే కలెక్టర్‌కు మీపై నివేదిక సమర్పిస్తానని ఎంపిడిఓ యం. చంద్రమౌళి మన ఊరు - మన బడి ఎఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఐకెపి సిబ్బంది, 29 పాఠశాలలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులు, పంచాయితీ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో మరుగుదొడ్లు, విద్యుత్, త్రాగునీటి సౌకర్యం అందించడం ద్వారా పిల్లలకు పాఠశాలల్లోకి రాగానే సహృద్భావ వాతావరణం కలిగేలా అమ్మ ఆదర్శ పాఠశాలలు 27, మన ఊరు - మన బడి క్రింద రెండు పాఠశాలలను ఎంపిక చేసి నిధులు మంజూరు చేయగా మన ఊరు - మన బడి క్రింద అన్నారుగూడెం, నిమ్మగడ్డ పాఠశాలల్లో పనులు అసంపూర్తిగా ఉండగా అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు పూర్తైనా వారికి బిల్లులు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, బిల్లులు చెల్లించాలంటే ఎంబి చేయాల్సి ఉంటుందని, ఎంబి లేకుంటే నగదు చెల్లించరని ఎందుకు పనులు పూర్తైనా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఈ నెల 18 వరకు ఎంబి పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్, ఎఈ, ఐకెపిఏపిఎం వెంకటేశ్వర్లు, సీసీలు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికుల నిరసన



*సత్తుపల్లి, జులై 12, ప్రభాతవార్త:*

సింగరేణి బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసేందుకు తలపెట్టిన ప్రయత్నాన్ని విరమించుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సింగరేణి కేంద్ర కార్యాలయం ముందు శుక్రవారం నిరాహారదీక్ష చేపట్టడం జరిగింది. సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ మరియు సత్తుపల్లి బ్రాంచ్ కార్యవర్గం ద్ద ఎత్తున తరలి వచ్చి నిరాహార దీక్షలో చేపట్టి విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ కార్మికులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేయాలని చూస్తుందని, ఈ ప్రయత్నాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన దీక్షలో బ్రాంచ్ అసిస్టెం ట్ కార్యదర్శి సూర్య ప్రకాష్, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి నర్సింహా రావు, కిష్టారం ఫిట్ కార్యదర్శి కిషోర్ కుమార్, జి. నాగేశ్వరరావు, యాదయ్య, వీరభద్రు, మోతీలాల్, కోటేశ్వరరావు, వినయ్ కుమార్, జయరాజు, నరేందర్, తిరుపతి, మహేష్, రామ్మోహన్ తదితరులున్నారు.

## సీఎంను కలిసిన మువ్వా



*సత్తుపల్లి, జులై 12, ప్రభాతవార్త:*

ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్ బాబు నీటిపారుదల సంస్థ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమించడంతో శుక్రవారం హైదరాబాదు రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసాయం రఘురామిరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, వైరా ఎమ్మెల్యేలు సాయం వెంకటేశ్వర్లు, రాందాస్ నాయక్‌లు ఉన్నారు

## మత్స్య సహకార సంఘం అధ్యక్షులను కలిసిన కల్లూరు ఎంపిపి బీరవల్లి రఘు



*కల్లూరు, జులై 12, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మెట్టు సాయి కుమార్‌ను కల్లూరు ఎంపిపి డాక్టర్ బీరవల్లి రఘు, వరంగల్ జెట్పి వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట శాస్త్రవేత్త జి. ప్రభాకర్, మత్స్యశాఖ హైదరాబాద్ వారు ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చేప పిల్లల అభివృద్ధి, మత్స్యశాఖ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమంపై పలు అంశాలపై లిఖితపూర్వకంగా అందజేశారు. ఈ సందర్భంగా మెట్టు సాయి కుమార్ సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకెళ్తానని నా వంతు కృషి, సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## వర్షపు నీటిలో నానుతున్న పోచవరం అంగన్‌వాడీ కేంద్రం



*కల్లూరు, జులై 12, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పోచవరం గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ వర్షపు నీరు చేరడం వలన ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వస్తే బోధనతో పాటు ఆట పాటలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కేంద్రంలో గర్భిణీలు, ఇద్దరు బాలింతలు నలుగురు మొత్తం 8 మంది చిన్న పిల్లలు ఉన్నారు. దీంతో అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు నాగేంద్రమ్మ వివరణ ఇస్తూ డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉండటం వలన నీరు బయటకు పోనందున ప్రతి సారి ఇదే విధంగా జరుగుతుందని, విధుల నిర్వహణ ఇబ్బందికరంగా ఉందని, స్థానిక ప్రత్యేక అధికారి కార్యదర్శికి తెలియపరిచినా కూడా పట్టించుకోవడం లేదని తెలుపుతున్నారు. ఈ విషయమై సిడిపిఒ, ఎంపిడిఓకు కూడా వివరించినట్లు పేర్కొన్నారు. ఇదే విధంగా చిన్నకోరుకొండితో మరి కొన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో ఇదే దుస్థితి ఉన్నట్లు లబ్ధిదారులు తెలుపుతున్నారు.

## జర్నలిస్టులపై పోలీస్ దాడి పట్ల ఖండన



*కల్లూరు, జులై 12, ప్రభాతవార్త*

హైదరాబాద్ యూనివర్శిటీలో బుధవారం వార్తల సేకరణలో భాగంగా వెళ్ళిన జర్నలిస్టులపై పోలీస్‌లు దాడి చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం కల్లూరులో టియుడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో విలేకరులు తహశీల్దార్ పులి సాంబశివుడుకు వినతిపత్రం సమర్పించారు. జీ తెలుగు రిపోర్టర్‌పై పోలీసులు పిడి గుద్దులతో దాడి చేసి లాక్కెళ్ళడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు కాకిత రామారావు, వేము రాంబాబు, అనిల్, క్రాంతి కుమార్, రాథోడ్ శ్రీనివాసరావులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మృతి

*పెనుబల్లి, జులై 12, ప్రభాతవార్త*



మండల పరిధిలోని లంకపల్లి గ్రామానికి చెందిన ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కొనకాల చిన్న వెంకటేశ్వరరావు శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించే కొనకాల వెంకటేశ్వరరావు మృతిపట్ల ఆ కుటుంబం పెద్ద దిక్కుని కోల్పోయింది. చిన్న వెంకటేశ్వరరావుకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. అందరితో ఎంతో సౌమ్యుడిగా పేరున్న చిన్న వెంకటేశ్వరరావు మరణంతో లంకపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

నివాళులర్పించిన డాక్టర్ మట్టా...

అనారోగ్యంతో మృతిచెందిన కొనకాల చిన వెంకటేష్ పార్థీవదేహాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండలం, లంకపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*పెనుబల్లి, జులై 12, ప్రభాతవార్త*

33/11 కెవి పెనుబల్లి విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం గం. 9.30 ల నుండి మధ్యాహ్నం గం. 12.30ల వరకు పెనుబల్లి, వి.ఎం. బంజర, రామచంద్రరావు బంజర, ఎర్ర బంజర, రంగారావు బంజర, సీతారాంపురం, టేకులపల్లి, బయ్యన్నగూడెం, నాయకులగూడెం తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్



*సత్తుపల్లి, జులై 12, ప్రభాతవార్త:*

సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ హైదరాబాదు రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె సత్తుపల్లి నియోజకవర్గంలోని పలు మండలాల్లో వివిధ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే డా. రాఘమయి కోరిక మేరకు సానుకూలంగా స్పందించారని ఆమె తెలియజేశారు. ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ వెంట ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసాయం రఘురామిరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణలు ఉన్నారు.

## న్యూవరల్డ్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



అశ్వాపురం,జులై12,ప్రభాతవార్త.
మండలకేంద్రంలోని న్యూ వరల్డ్ పాఠశాలలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ ముత్తినేని సుజాత హాజరై కొత్త తరగతులలోకి అడుగిడుతున్న చిన్నారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్పకుమారి రవీంద్ర పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు దొడ్డ రమేష్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సంతాపసభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

బయ్యారం,జూలై12,ప్రభాతవార్త
గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రతిఘటన పోరాటాన్ని నిర్మించడంలో తనదైన పాత్ర పోషించిన రాధక్క అమరత్వాన్ని స్మరిస్తూ సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో వరంగల్‌లో ఈ నెల 14న నిర్వహించే సంతాపసభకు సంబందించిన గోడపత్రికను శుక్రవారం మండలకేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ భారత విప్లవోద్యమ చరిత్రలో గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో ఉవ్వెత్తున సాగిన ప్రతిగటన పోరాటంలో రాధక్క ప్రత్యక్షంగా పాల్గొని నాయకత్వం వహించిందన్నారు. తన చివరి శ్వాసవరకు ప్రతిఘటన పోరాట రాజకీయాలతోనే పోరాడిందన్నారు. ఆమె మరణం విప్లవోద్యమానికి తీరని లోటన్నారు. వరంగల్‌లో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షురాలు అనురాధ, రామగిరి బిక్షం, ఊకె పద్మ, తుడుం వీరభద్రం, నాగేశ్వర్‌రావు, యుగెందర్, మహేష్, మురళి, సంగయ్య, ఐలయ్య, శేషు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ల ధర్నాలు జయప్రదం చేయాలి



మరిపెడ,జూలై12,ప్రభాతవార్త
రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడిల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తలపెట్టిన అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఈ నెల 15నుండి 19వరకు అన్ని అంగన్వాడి కేంద్రాలకు చెందిన టీచర్లు, ఆయాలు ధర్నాలకు వెళ్తున్నామని సంఘం జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ తెలిపారు. ఈ సందర్భంగా అనుమతి ఇవ్వాలని సిడిపివో శిరీషకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో అంగన్వాడిల సమస్యలు పరిష్కరిస్తామని హామి ఇచ్చారన్నారు. గత సమ్మెకాలం నాటి జీతాలు కూడా చెల్లించకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఇచ్చిన హామిల అమలు కోసం మరోసారి పోరాటాలకు సిద్దమవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షురాలు కుమ్మరికుంట్ల జ్యోతి, నాయకురాలు ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మరిపెడ,జూలై12,ప్రభాతవార్త
మరిపెడ సబ్‌డివిజన్ పరిధిలోని మరిపెడ, ఎడ్జెర్ల, ఎల్లంపేట 33/11కేవి సబ్ స్టేషన్‌లలో మరామత్తుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఏడిఈ లోక్‌నాథ్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా సబ్‌స్టేషన్‌లలోని ఆయా గ్రామాలలోని విద్యుత్ వినియోగదారులకు 8గంటల నుండి 11గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నేలకొండపల్లి, జూలై 12 ప్రభాతవార్త:
ఈ నెల 13వ తేదీ ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు కొత్తకొత్తూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో కరెంట్ సరఫరా నిలిపి వేయనున్నట్లు నేలకొండపల్లి విద్యుత్ ఏఈ కే.రామారావు శుక్రవారం స్థానిక విలేకరులకు తెలిపారు. కొత్తకొత్తూరు సబ్‌స్టేషన్ మరమ్మత్తులు, విద్యుత్ తీగలకు తగిలే చెట్ల కొమ్మలను కొట్టివేయడం వంటి పనులు చేపట్టనుండటం వలన విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆయన చెప్పారు. దీని వలన విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని నేలకొండపల్లి, కొత్తకొత్తూరు, పాతకొత్తూరు, తిరుమలాపురం, పైనంపల్లి, బోదులబండ గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన చెప్పారు. అందువలన వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## ఎరువుల యాజమాన్య పద్దతులు పాటించండి



నేలకొండపల్లి, జూలై 12 ప్రభాతవార్త:
పత్తి పంట సాగులో ఎరువుల యాజమాన్య పద్దతులను రైతులు పాటించాలని కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర వెల్లడించారు. శుక్రవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గువ్వలగూడెం గ్రామం నందు పత్తి పంట సాగు, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి రైతులకు ఆయన వివరించి చెప్పారు. అలాగే, క్రాప్ బుకింగ్‌లో భాగంగా సర్వే నెంబర్‌లలో వేసిన పంటలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఇవో రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

### అయోధ్యకు తరలి వెళ్లిన హరిజనులు...

### బాల రాముని దర్శనానికి బయలుదేరిన కామేపల్లి వాసులు



కామేపల్లి, జూలై 12 ప్రభాతవార్త:
కామేపల్లి గ్రామానికి చెందిన హరిజనులు అయోధ్య బాల రాముని దర్శనానికి శుక్రవారం బయలుదేరి వెళ్ళారు.హరిజనవాడకు చెందిన శ్రీరామనవమి భక్తమండలి ఆధ్వర్యంలో కాలనీకి చెందిన సుమారు 100 మంది భక్తులు అయోధ్యలోని బాలరాముడు వారణాసి కాశీ తదితర పుణ్యక్షేత్రాలు దర్శించేందుకు మూకుమ్మడిగా వెళ్ళారు.అయోధ్యలో బాలరాముని ప్రతిష్ట అనంతరం తాము ఎలాగైనా అయోధ్య రాముని దర్శించుకోవాలని సంకల్పించారు.దీంతో వారంతా కలిసి వ్యవసాయ పనులు ముమ్మరం కాకముందే దర్శించుకొని రావాలని భావించి మహిళలు, వృద్దులు సైతం బయలుదేరి వెళ్ళారు.జైశ్రీరామ్ అంటూ నినాదాలతో ప్రదర్శనగా తరలివెళ్లడం అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో భక్త మండలి సభ్యులు కన్నమాల వెంకటేశ్వర్లు, కామా వెంకటేశ్వర్లు, కన్నమాల రాంబాబు,కన్నమాల వెంకటేశ్వర్లు, చెన్నయ్య, బిక్షం, మధు, రమేష్, నగేష్, మంచాల వెంకన్న,బాబు,మేదర సరితరాణి,కామా భాగ్యమ్మ,కన్నమాల విజయ,మేడం నర్సమ్మ,వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.వీరంతా గత 5 దశాబ్దాలుగా శ్రీరామనవమి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు.కులమతాలకతీతంగా నిర్వహించడం గొప్ప విశేషం.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కామేపల్లి, జూలై 12 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం ముచ్చర్ల సబ్ స్టేషన్ పరిధిలోని ముచ్చర్ల టౌన్ ఫీడర్, సాతానిగూడెం ఫీడర్, బిజిన్ బంజర పీడర్, మద్దులపల్లి పీడర్‌లకు, ముచ్చెర్ల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు, వ్యవసాయ మోటార్లకు, ఇండ్లకు శనివారం కరెంట్ నిలుపుదల చేయడం జరుగుతుందని కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు.ఉదయం 7గంటల నుండి 11 గంటల వరకు 33కేవీ ఎస్ఎస్ ముచ్చర్ల లైన్‌లో రిపేరు పనులు నిర్వహిస్తున్నందున శనివారం ఉదయం 7గంటల నుండి 11గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదని తెలిపారు.ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.




### నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## బీమా పాలసీని సద్వినియోగం చేసుకోవాలి



నేలకొండపల్లి, జూలై 12 ప్రభాతవార్త:
టర్మ్ లైఫ్ ఇన్స్‌రెన్స్ బీమా పాలసీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ మేనేజర్ వి.రాజేశ్వరరావు వెల్లడించారు. యూనియన్ బ్యాంక్, ఎల్ఐసి కల్సి చేసిన టర్మ్ లైఫ్ ఇన్స్‌రెన్స్ రూ.10లక్షల బీమా చెక్కును ఇటీవల వడదెబ్బ సోకి మృతి చెందిన గంగిరెద్దులు ఆడిస్తూ జీవనం సాగించే నేలకొండపల్లికి చెందిన మాదాసి వెంకయ్య మృతిని పురస్కరించుకుని మృతుడి భార్య మాదాసి వీరమ్మకు శుక్రవారం యూనియన్ బ్యాంక్ నందు బీమా చెక్కును ఆయన అందచేసారు. బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్, ఎల్ఐసి సంస్థలు సంయుక్తంగా టర్మ్ లైఫ్ ఇన్స్‌రెన్స్ పథకాన్ని అమలు చేస్తున్నాయని ఆయన చెప్పారు. ఈ పథకంలో చేరటానికి 60ఏళ్ళ లోపు వయస్సు గల మహిళలు, పురుషులు ఎవ్వరైనా అర్హులైనని ఆయన అన్నారు. హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు, ఇళ్లల్లో పని చేస్తూ జీవనం సాగించే వారు, షాపులలో గుమస్తాలుగా పని చేసే వారు, ఆటో, లారీ డ్రైవర్‌లు, ఇతర పేద వర్గాల ప్రజలు చేరవచ్చునని ఆయన చెప్పారు. ఈ పథకంలో చేరిన వారు సంవత్సరానికి రూ.1,550లు చెల్లిస్తే సహజ మరణానికి రూ.10లక్షలు, అదే విధంగా 70ఏళ్ళ వరకు గల వారికి ఏడాదికి రూ.306లు ప్రీమియం చెల్లిస్తే యాక్సిడెంట్‌గా మృతి చెందితే రూ.30లక్షలు పాలసీ చెల్లిస్తోందన్నారు. టర్మ్ లైఫ్ ఇన్స్‌రెన్స్ బీమా పాలసీని ప్రజలు వినియోగించుకుని వారి కుటు ంబాలలో మంచి జీవితాన్ని మెరుగుపర్చుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి యూనియన్ బ్యాంక్ అధికారులు వంగవేటి లక్ష్మణ్‌కుమార్, శ్రీకాంత్, వాసు, రామకృష్ణ, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల దాడిని నిరసిస్తూ జర్నలిస్టుల ర్యాలీ,




నేలకొండపల్లి, జూలై 12 ప్రభాతవార్త:
హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో జీన్యూస్ రిపోర్టర్ చరణ్ పై పోలీసులు దాడి చేయడాన్ని నిరసిస్తూ టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో శుక్రవారం నేలకొండపల్లి లోని పొట్టిశ్రీరాములు సెంటర్ నందు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు నిరసన ప్రదర్శన, ధర్నా, రాస్తారోకో ఆందోళన నిర్వహించారు. జర్నలిస్టుల పై పోలీసుల దాడిని అరికట్టాలని, పోలీసుల జులుం నశించాలని వారు నినాదాలు చేసారు. తర్వాత, పొట్టిశ్రీరాములు సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు వారు ర్యాలీ నిర్వహించారు. అనంతరం, నేలకొండపల్లి మండల తహసీల్దార్ కే.గౌరీశంకర్‌కు వారు వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా సహాయ కార్యదర్శి పొలంపల్లి నాగేశ్వరరావు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు నాగరాజు, కోటయ్య, నర్సింహారావు, గొలుసు ఆంజనేయులు, దేగల వెంకటేశ్వర్లు, వడ్లమూడి వెంకటేశ్వర్లు, మల్లెబోయిన ఉపేందర్, కోలేటి నారాయణ, రామచందర్, శ్రావణ్‌కుమార్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

-నిరుద్యోగ యువత టార్గెట్‌గా దళారీల గాలం

-ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగాలంటూ రూ.5లక్షల వసూళ్లు

-ఏజెన్సీలకు నిరుద్యోగులకు మధ్యవర్తులుగా దళారీల దోపిడి

-ఉమ్మడి జిల్లాలో వందల సంఖ్యలో మోసపోయిన నిరుద్యోగులు

-ఉద్యోగాలు రాక డబ్బుల పోగొట్టుకుని లబోదిబో మంటున్న యువత

-రూ.కోట్లలో పోగేసుకుంటున్న దళారీల వ్యవస్థ

-పోలీసులను ఆశ్రయిస్తున్న నిరుద్యోగులు

# కాంట్రాక్టు కొలువుల దందా



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ప్రభుత్వ ఉద్యోగాలు రాక..ప్రయివేటు రంగంలో సరైన అవకాశాలు లేక నిరుద్యోగ యువత కొట్టుమిట్టాడుతున్న విషయం తెలిసిందే..ఎంఎస్సీ, ఎంబీఏ, బీటెక్, పీజీ పట్టాలను పట్టుకుని చిన్నపట్టణాలు సహా మహానగరాలలో నిరుద్యోగులు ఉద్యోగాల వేట కొనసాగిస్తూనే ఉన్నారు. చదువుకున్న చదువులకు సరైన ఉద్యోగాలు లేకపోవడంతో ఎక్కడ ఏ చిన్న ఉద్యోగం దొరికినా సరే పట్టెడన్నం కోసం పట్టుసడలించుకుంటున్నారు నిరుద్యోగులు..చాలీ చాలని వేతనాలతో శ్రమదోపిడికి గురవుతున్నా పిల్లాపాపలను సాకుకుంటూ దినదిన గండంగా ప్రయివేటు కొలువులు చేసుకుంటూ జీవితాలను ఈడ్చుకొస్తున్నారు..ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాలు కష్టతరమేనన్న విషయం తెలుసుకున్న నిరుద్యోగులు ప్రయివేటు రంగాల్లో పయనం కొనసాగిస్తున్నారు. గడిచిన కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వరంగ సంస్థలలో భారీ ఎత్తున్న ప్రభుత్వం కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పద్దతిలో ఉద్యోగాలను భర్తీ చేస్తూ వస్తుంది. ఈ ఉద్యోగాలకు సంబంధించి ప్రభుత్వం ఏజెన్సీలను ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. ఇంత వరకు బాగానే ఉన్న ఇప్పుడు రాష్ట్రంలో ఈ ఏజెన్సీ వ్యవస్థలకు కాంట్రాక్టు ఉద్యోగాలు బంగారు బాతుల్లా తయారయ్యాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాంట్రాక్టు ఉద్యోగాల భర్తీకి సంబంధించి విధివిధానాలు, విద్యార్హతలు, అనుభవం వంటి విషయాలను పక్కాగా పాటించాల్సి ఉన్నప్పటికీ వాటన్నింటికీ తిలోదకాలు ఇస్తూ నియామకాలను చేపడుతున్నట్లు ఆరోపణలు పెల్లుబికుతున్నాయి. ఇందుకు ఆజ్యం పోసినట్లుగానే నేడు రాష్ట్రంలో ఉద్యోగాల పేరిట నిరుద్యోగుల నుంచి రూ.లక్షల్లో వసూళ్లకు దందాను ప్రారంభించినట్లు సమాచారం. అంతేకాదు ప్రభుత్వ ఉత్తర్వులంటూ ఫేక్ పత్రాలను సృష్టించి అమాయక యువతను మోసం చేస్తుండటం చూస్తూనే ఉన్నాం.ఈ ఏజెన్సీలకు నిరుద్యోగులకు మధ్య దళారీ వ్యవస్థ చేరడంతో ఉద్యోగాల రేట్లు ఆకాశాన్నంటుతున్నాయంటే అతిశయోక్తి కాదు. అంతే కాదు ప్రతి నియోజకవర్గంలో ఇద్దరు ముగ్గురు దళారులు ఏర్పడి ఆ నియోజకవర్గంలోని నిరుద్యోగులను ట్రాప్‌చేసి మరీ రూ.లక్షలు దండుకుంటున్నారంటూ వార్తలు దావానలంలా వ్యాపిస్తున్నాయి.

**వేతనాన్ని బట్టీ కొలువుల ధర**

ప్రభుత్వ కార్యాలయాల్లో కాంట్రాక్టు ఉద్యోగాలంటూ దళారీ వ్యవస్థ నేరుగా తమక సమీప బంధువులతో పాటు స్నేహితులను వలలో వేసుకుంటున్నారు. ఒక్క సారి ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగం వచ్చిందంటే పర్మినెంట్ కూడా అవుతుందని మాయమాటలు చెబుతూ కార్యాలయం వేతనంను బట్టీ రూ.3లక్షల నుంచి రూ.5లక్షల వరకు వసూళ్లకు పాల్పడుతున్నారు. వాస్తవానికి ఈ కాంట్రాక్టు ఉద్యోగాలు నిబంధనల ప్రకారం జిల్లా అధికారుల సమక్షంలో అర్హతలను బట్టి నియమించాల్సి ఉంటుంది కానీ ఏజెన్సీ వ్యవస్థనే ఈ తతంగం అంతా చూసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వ కార్యాలయాల్లో అటెండర్, క్లర్క్, కంప్యూటర్ ఆపరేటర్, గురుకులాలలో ఉపాధ్యాయ, కుక్, ఎలక్ట్రీషియన్ ఇలా ఒకటేంటి ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ఏఏ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయో వాట్సప్‌లలో సదరు నిరుద్యోగులకు చూపిస్తూ గాళాల వేసి చేపలకు ఉచ్చుబిగిస్తున్నట్లు బిగిస్తున్నారు. అసలే ప్రభుత్వ కార్యాలయాల్లో కాంట్రాక్టు ఉద్యోగం కాబట్టి ముందు కొలువులో ఎలానైనా చేరాలనే ఉద్దేశ్యంతో నిరుపేద నిరుద్యోగులు, తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ డబ్బులు చెల్లిస్తున్నారు. కానీ డబ్బులు తీసుకుని కొన్ని రోజుల వరకు తిప్పుకుని ఆ తర్వాత పత్తాకు లేకుండా సదరు దళారులు పోతుండటంతో నిరుద్యోగులు లబోదిబోమంటున్నారు. ఇలా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈ తంతు వెలుగులోకి వస్తున్న విషయాలను చూస్తూనే ఉన్నాం. కొంత మంది పోలీసులను ఆశ్రయిస్తున్నా నేటికీ డబ్బులు రికవరీలు కాక నిరుద్యోగులు పడుతున్న బాధ వర్ణణాతీతం.

**రూ.కోట్లలో దందా..ఆపై దర్జా జీవితాలు**

ఉద్యోగాల పేరిట నిరుద్యోగుల నుంచి రూ.కోట్లలో కాజేస్తున్న వ్యక్తులు ఉద్యోగాలు ఇప్పించకపోగా బాధితులు పోలీసులను ఆశ్రయిస్తున్నా డబ్బులు చెల్లించకపోగా దర్జాగా జీవితాలను గడిపేస్తున్నారు. ఏముంది బీటింగ్ కేసులేగా పెట్టుకోపోండి అన్న రీతిలో దందా చేస్తున్న దళారులు నిరుద్యోగులను బెదిరిస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. పోలీసులు సైతం నిరుద్యోగులకు న్యాయం చేసేవిధంగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ రోజురోజుకు కాంట్రాక్టు ఉద్యోగాల పేరుతో జిల్లాల్లో ఉద్యోగాలంటూ దళారుల ఆగడాలు పెరిగిపోతూనే ఉన్నాయి. అంతే కాదు నిరుద్యోగులు సైతం దళారుల ఉచ్చులో బిగుస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా నిరుద్యోగ యువత కాంట్రాక్టు ఉద్యోగాల పేరుతో డబ్బులంటూ ఎవరైనా వస్తే తమకు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచిస్తున్నారు. ఇప్పటికైనా యువత మారుతారో లేక మాయమాటల్లో పడి డబ్బులు పోగొట్టుకుంటారో వేచిచూడాలి మరి.

# పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలి

-ఎటువంటి ఫిర్యాదులు రాకుండా ప్రక్రియ పూర్తి చేయాలి

-వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరి శరత్



భద్రాచలం, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేయుచున్న ప్రధానోపాధ్యాయులు, టీచర్లు పదోన్నతులు, బదిలీల ప్రక్రియ సంబంధిత డీడీ ట్రైబల్ వెల్ఫేర్, డీటీవోలు పారదర్శకంగా చేపట్టి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా ప్రక్రియ పూర్తి చేయాలని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరి శరత్, సంబంధిత, డీడీ ట్రైబల్, డీటీడీవోలకు ఆదేశించారు. శుక్రవారం గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం హైద్రాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బదిలీల ప్రక్రియపై తీసుకోవాల్సిన కార్యాచరణపై ఆయన తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాలలో కానీ, ఆశ్రమ పాఠశాలలో పని చేయుచున్న ప్రధానోపాధ్యాయులు, 05 సంవత్సరాలు, ఉపాధ్యాయులు 08 సంవత్సరాలు ఒకే చోట పనిచేసిన వారికి తప్పనిసరిగా కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేయాలని, 70 శాతం మెడికల్ పరంగా ఇబ్బందుల్లో ఉన్న వారికి ప్రభుత్వం సూచించిన విధంగా వెసులుబాటు కల్పించి బదిలీ చేయాల్సిన ఉంటుందని అన్నారు. బదిలీ, ప్రమోషన్‌లు కోరు హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, సిబ్బందిని ప్రభుత్వ జీవో 17 ప్రకారం ఈ నెల 12 నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్‌లను చేసుకునే విధంగా సంబంధిత డీడీ ట్రైబల్ వెల్ఫేర్, టీటీడీవోలు ప్రత్యేక బాధ్యత వహించాలని, బదిలీల సినియార్టీ వైజ్‌గా చేయాలని, ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు తీసుకోగానే సీనియార్టీ లిస్టు కేటగిరి, క్యాడర్‌ల వారిగా తప్పనిసరిగా డీడీ ట్రైబల్ వెల్ఫేర్, డీటీడీవో కార్యాలయంలో ప్రదర్శించాలని, సంబంధిత హెచ్‌ఎంలు, టీచర్లు సీనియార్టీ లిస్టులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వారం రోజుల్లోపై అధికారులు దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. బదిలీల ప్రక్రియ కౌన్సిలింగ్ ద్వారా నిర్వహించాలని, ఐటీడీఏ పరిధిలో ప్రాజెక్టు అధికారి, కమిటీ సభ్యుల ద్వారా బదిలీలు చేపట్టాలని, ఐటీడీఏ లేని చోట జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ కమిటీ ఆధ్వర్యంలో బదిలీలు చేపట్టాలని, అందుకు డీడీ ట్రైబల్ వెల్ఫేర్ డీటీడీవోలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం సూచించిన జీవో 17 ప్రకారం భద్రాచలం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుపబడుతున్న ఆశ్రమ పాఠశాలలో పనిచేయుచున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి ఎటువంటి పొరపాట్లు లేకుండా బదిలీలు ప్రక్రియ పూర్తి చేస్తామని, ఐటిడిఏ పీవో తరుపున ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్ సెక్రటరికి తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంచార్జ్ డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి, వివిధ జిల్లాల డీడీ ట్రైబల్ వెల్ఫేర్, డీటీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# బస్సులో వైజ్ఞానిక ప్రదర్శన

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :: పట్టణంలోని కూనవరం రోడ్డులో గల శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో ఫ్యూచరిస్టిక్ ల్యాబ్ ఆన్‌వీల్స్ వారి ఆధ్వర్యంలో బస్సులో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన ఏర్పాటు చేసిన వారిలో సీఈవో మధులాష్‌బాబు, 10మంది సభ్యుల బృందం హాజరవ్వగా, ముఖ్య అతిథులుగా ఐటిడిఏ నుంచి ఏటీడీవో నరసింహారావు, ఏఎంవో రమణయ్య పాల్గొన్నారు. ఫ్లోబస్ సైన్స్ అండ్ టెక్నాలజీ కార్యక్రమ నిర్వహణకు ఆర్థిక సహకారం అందించిన ఎస్2టెక్ కంపెనీ సీఈవో వీర్లపాటి దయాకర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా మధులాష్‌బాబు మాట్లాడుతూ .. సైన్స్ అండ్ టెక్నాలజీ నేటి తరం విద్యార్థిని, విద్యార్థులకు అవసరం అని, ఏఆర్ -వీఆర్, ఐవోటీ, రోబోటిక్స్, డ్రోన్స్, 3డీ ప్రింటింగ్స్, హలోగ్రామ్స్ తదితర కంప్యూటర్ టెక్నాలజీకు సంబంధించిన ప్యూలను డిస్ప్లే చేసి చూపించడం జరుగుతుందని అన్నారు. అనంతరం పాఠశాల అధ్యక్షుడు పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ .. మారుమూల గిరిజన ప్రాంతాల నుంచి వచ్చిన శిశుమందిర్ విద్యార్థిని, విద్యార్థులకు ఈ టెక్నాలజీని అందించడానికి ముందుకు వచ్చిన దయాకర్ కృషి అభినందనీయమని అన్నారు. మధులాష్‌బాబు, బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి గట్టు వెంకటాచారి, కోశాధికారి కుంచాల రాజారాం, ఆవుల సుబ్బారావు, కదాలి నాగరాజు, ప్రధానోపాధ్యాయురాలు గీత, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడం ఆఫర్లతో దూసుకెళ్తున్న జీవీమాల్

- అవాక్కయ్యే డిస్కౌంట్లు...భారీ తగ్గింపు ధరలు
- వస్త్రవ్యాపార రంగంలో దిగ్గజం మన జీవీమాల్...




చుంచుపల్లి, జూలై 12 - ప్రభాతవార్త: అసలు ఎవరు కనీవినీ ఎరుగని ధరలు... ఊహించని డిస్కౌంట్లు.. వింటే చాలు అవాక్కయ్యే ఆఫర్లు ప్రకటించి అందరి మనస్సులు దోచు కోవడంతో పాటు వస్త్ర వ్యాపార రంగంలో దిగ్గజంగా మన కొత్తగూడెం జీవీమాల్ అని చెప్పడం తప్పదు లేదు... వస్త్ర వ్యాపార ప్రపంచంలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటూ సందర్భాన్ని బట్టి మగువల మనస్సు దోచుకునే ఆఫర్లు ప్రకటిస్తూ తిరుగులేని దిగ్గజంగా నిలుస్తుంది మన జీవీ మాల్... ఇప్పుడు ఆషాడం మాసం ప్రారంభం కావడంతో కేజీ సేల్స్‌తో పాటు 50 శాతం డిస్కౌంట్ ప్రకటించడంతో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. తన ఆఫర్లు, తక్కువ ధరలతో వస్త్ర వ్యాపారులకు ఛాలెంజింగ్‌గా నిలుస్తుంది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే క్వాలిటీతో పాటు క్వాంటిటీ, పేద, మధ్య తరగతి ప్రజలకు నచ్చిన డిజైన్లు, వారికి సరసమైన ధరలు, ఇలా అన్ని విధాలుగా జీవీ మాల్ నిలుస్తుంది. ఇప్పుడు ఆషాడం ఆఫర్లతో ప్రజల ఆదరణ పొందుతోంది.